# RRB Technician Grade III 2025

## Technician Grade III · CEN 02/2025 · General Science · Question Paper Compilation

**Telugu**

All 9 Shifts (Sets) · General Science Section · Official Answer Key

## About this Compilation

This booklet compiles all **9 shift papers** of the **RRB Technician Grade III 2025** examination (CEN 02/2025) in **Telugu** (**General Science** section only), with the correct option marked as per the official answer key.

✓ Correct option (highlighted green)

### How to use

- Use the **Index** page to jump directly to any set (clickable).
- Questions appear in shift order, numbered 1 onward within each set.
- Diagram and wide-table questions appear at full width at the end of their set.
- The correct answer is highlighted in green with a tick.

### More from QMaths

Check your marks, normalized score and zone-wise rank free at **rank.qmaths.in**. Master English vocabulary with the **Blackbook** app.





***Toppers' Choice, Blackbook of English Vocabulary, Now available in App format : DOWNLOAD NOW***

## Index — All Sets (click to open)


- **Set 1** — 06 Mar 2026, 9:00 AM - 10:30 AM
- **Set 2** — 06 Mar 2026, 12:45 PM - 2:15 PM
- **Set 3** — 06 Mar 2026, 4:30 PM - 6:00 PM
- **Set 4** — 09 Mar 2026, 9:00 AM - 10:30 AM
- **Set 5** — 09 Mar 2026, 12:45 PM - 2:15 PM
- **Set 6** — 09 Mar 2026, 4:30 PM - 6:00 PM
- **Set 7** — 10 Mar 2026, 9:00 AM - 10:30 AM
- **Set 8** — 10 Mar 2026, 12:45 PM - 2:15 PM
- **Set 9** — 10 Mar 2026, 4:30 PM - 6:00 PM

## General Science

40 Questions • Answer Key

**Q1** General Science

మొక్కల కణాలలో కణ కుడ్యం యొక్క ప్రాథమిక విధి ఏమిటి?

A. కణ శ్వాసక్రియను నియంత్రించడం

B. దృఢత్వం(రిజిడిటీ) మరియు రక్షణను అందించడం ✓

C. పోషకాల రవాణా

D. కణ విభజనను నియంత్రించడం

**Q2** General Science

సారూప్యతను జత చేయడానికి ఒక పదాన్ని ఎంచుకోండి.

కేంద్రకం : నిజకేంద్రక కణం :: న్యూక్లియోయిడ్: ________

A. బహుకణ జీవి

B. కేంద్రక పూర్వ కణం ✓

C. మొక్కల కణం

D. జంతు కణం

**Q3** General Science

ఒక కటకం నిజ మరియు విలోమ ప్రతిబింబాన్ని ఏర్పరిచినట్లయితే, ప్రతిబింబం h' యొక్క ఎత్తు సాధారణంగా ___________ గా తీసుకోబడుతుంది.

A. ధనాత్మకంగా, కానీ వస్తువు ఎత్తు కంటే తక్కువ

B. ఇది అక్షం క్రింద ఉన్నందున ఋణాత్మకంగా ఉంటుంది ✓

C. మిథ్యా వస్తువు అయినపుడు మాత్రమే ఋణాత్మకంగా

D. ఇది అక్షం పైన ఉన్నందున ధనాత్మకంగా

**Q4** General Science

పంట దిగుబడిని పెంచడానికి ఈ క్రింది వాటిలో ఏది సహాయపడుతుంది?

A. నీటిపారుదల లేకుండా నాసిరకం విత్తనాలను ఉపయోగించడం

B. పంటల రక్షణను నిర్లక్ష్యం చేయడం

C. నీటిపారుదల కోసం వర్షపు నీటిని మాత్రమే ఉపయోగించడం

D. నాణ్యమైన విత్తనాలు, నీటిపారుదల, ఎరువులు, పంటల రక్షణను ఉపయోగించడం ✓

**Q5** General Science

క్రింది వాటిలో, టూత్‌పేస్ట్ క్షార స్వభావం కలిగి ఉండటానికి గల కారణాన్ని ఏది సరిగ్గా వివరిస్తుంది?

A. ఆహారం తిన్న తర్వాత నోటిలో ఏర్పడే ఆమ్లాన్ని తటస్థీకరించడానికి ✓

B. లాలాజలంలో ఎంజైమ్ చర్యకు ఆమ్ల యానకాన్ని అందించడానికి

C. నీటితో ప్రతిస్పందించి హైడ్రోజన్ అయాన్లను విడుదల చేయడానికి

D. లాలాజలం యొక్క pH ని తగ్గించడానికి మరియు క్యావిటీలను నివారించడానికి

**Q6** General Science

జీవి యొక్క శరీరం సరిగ్గా రెండు సారూప్య భాగాలుగా విడిపోయే ప్రక్రియను________అని పిలుస్తారు.

A. ద్విదావిచ్ఛిత్తి ✓

B. బహుళ విచ్ఛిత్తి

C. కోరకీభవనం

D. విచ్ఛిన్నం

**Q7** General Science

ఒక బలాన్ని వర్తింపజేసినప్పుడు కూడా ఒక వస్తువు స్థానభ్రంశం సున్నా అయితే, దానిపై జరిగిన పని ఏమిటి?

A. ధనాత్మక

B. రుణాత్మక

C. సున్నా ✓

D. అనంతం

**Q8** General Science

9 g నీటిలో 1 g హైడ్రోజన్ మరియు 8 g ఆక్సిజన్ ఉంటే, అప్పుడు 36 g నీరు:

A. 4 g హైడ్రోజన్ మరియు 32 g ఆక్సిజన్ కలిగి ఉంటుంది ✓

B. 3 g హైడ్రోజన్ మరియు 24 g ఆక్సిజన్ కలిగి ఉంటుంది

C. 4 g హైడ్రోజన్ మరియు 24 g ఆక్సిజన్ కలిగి ఉంటుంది

D. 3 g హైడ్రోజన్ మరియు 32 g ఆక్సిజన్ కలిగి ఉంటుంది

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q9** General Science

కార్బన్ ఉపయోగించి మెగ్నీషియం ఆక్సైడ్ నుండి మెగ్నీషియం వెలికితీసేందుకు(నిష్కర్షించేందుకు) ధృతిమాన్ ప్రయత్నిస్తాడు. ప్రయత్నం విఫలమైంది. కారణం ఏమిటి?

A. కార్బన్ ఆక్సిజన్‌తో తీవ్రంగా చర్య జరుపుతుంది.

B. కార్బన్ మెగ్నీషియం కంటే తక్కువ రియాక్టివ్(క్రియాశీలం)గా ఉంటుంది. ✓

C. మెగ్నీషియం కార్బన్‌తో కలిసి అస్థిర సమ్మేళనాన్ని ఏర్పరుస్తుంది.

D. ఈ చర్య కేవలం కార్బన్ మోనాక్సైడ్‌ను మాత్రమే ఉత్పత్తి చేస్తుంది.

**Q10** General Science

ఏ గణన $CaCl_2$ యొక్క ఫార్ములా యూనిట్ ద్రవ్యరాశిని సరిగ్గా నిర్ణయిస్తుంది?

A. Ca యొక్క పరమాణు ద్రవ్యరాశి + (Cl యొక్క పరమాణు ద్రవ్యరాశి ÷ 2) = 40 + 17.75 = 57.75 u

B. Ca యొక్క పరమాణు ద్రవ్యరాశి + (2 × Cl యొక్క పరమాణు ద్రవ్యరాశి) = 40 + 71 = 111 u ✓

C. Ca యొక్క పరమాణు ద్రవ్యరాశి × Cl యొక్క పరమాణు ద్రవ్యరాశి = 40 × 35.5 = 1420 u

D. Ca యొక్క పరమాణు ద్రవ్యరాశి + Cl యొక్క పరమాణు ద్రవ్యరాశి = 40 + 35.5 = 75.5u

**Q11** General Science

క్రింది వాటిలో రసాయన ద్వంద్వ వియోగ(డబుల్ డిస్‌ప్లేస్‌మెంట్) చర్యకు ఉదాహరణ ఏది?

A. Na2O + H2O→ 2 NaOH

B. $H_2 + Cl_2 \rightarrow 2HCl$

C. 2Mg + O2 → 2MgO

D. $AgNO_3 + NaCl \rightarrow AgCl + NaNO_3$ ✓

**Q12** General Science

పొటాషియం నీటితో చర్య జరిపినప్పుడు, మనం దీనిని గమనిస్తాము:

A. తేలికపాటి బుడగలు మరియు నెమ్మదైన చర్య

B. ప్రకాశవంతమైన మంట మరియు వేగవంతమైన చర్య ✓

C. ఆకుపచ్చ సమ్మేళనం ఏర్పడటం చూస్తాము

D. కనిపించే మార్పు ఉండదు

**Q13** General Science

గురుత్వాకర్షణ బలం ప్రభావంతో కదులుతున్న మరియు ఊర్ధ్వముఖంగా నిలువుగా పైకి విసిరిన వస్తువుకు చలన సమీకరణాలను వర్తింపజేసేటప్పుడు, త్వరణం(a) ని _________ గా తీసుకోవాలి.

A. ఇది తొలి చలనాన్ని వ్యతిరేకిస్తుంది కాబట్టి రుణాత్మకంగా. ✓

B. చలనం యొక్క దిశతో సంబంధం లేకుండా.

C. ఇది వేగం యొక్క దిశలోనే ఉంటుంది కాబట్టి ధనాత్మకంగా.

D. గురుత్వాకర్షణ స్థిరంగా ఉంటుంది కాబట్టి ధనాత్మకంగా.

**Q14** General Science

పరిమిత పురుగుమందుల వాడకం ఉన్నప్పటికీ జైవిక వృద్ధికరణం ఆరోగ్యానికి ఎందుకు ప్రమాదకరం?

A. జీవఅధోకరణం చెందని పురుగుమందులు వరుస పోషక స్థాయిలలో పేరుకుపోతాయి ✓

B. జీవఅధోకరణం చెందని పురుగుమందులు వెంటనే విసర్జించబడతాయి మరియు కొనసాగవు

C. ఆహార గొలుసు పైకి కదులుతున్న కొద్దీ పురుగుమందుల విషపూరితత్వం తగ్గుతుంది

D. పురుగుమందులు మట్టి సూక్ష్మజీవులను మాత్రమే ప్రభావితం చేస్తాయి, అధిక జీవులను కాదు

**Q15** General Science

క్రింది వాటిలో, సంధాయక కణజాలం యొక్క ప్రాథమిక పనితీరును ఏది ఉత్తమంగా వివరిస్తుంది?

A. ఎపిథీలియల్ ఉపరితలాలపై జీర్ణమైన పోషకాలను గ్రహించడం

B. వేగవంతమైన కమ్యూనికేషన్ కోసం విద్యుత్ ప్రచోదనలను నిర్వహించడం

C. సంకోచం మరియు సడలింపు ద్వారా బలాన్ని ఉత్పత్తి చేయడం

D. శరీర భాగాలకు మద్దతు ఇవ్వడం మరియు స్ట్రక్చరల్ ఫ్రేమ్‌వర్క్(నిర్మాణాత్మక చట్రం) అందించడం ✓

**Q16** General Science

ఒక మిశ్రమలోహం యొక్క నిరోధకత్వం(రెసిస్టివిటీ) సాధారణంగా దానిలో ఉండే లోహాల కంటే ఎక్కువగా ఉంటుంది, మరియు ఈ ధర్మం మిశ్రలోహాలను _________ కోసం అనుకూలంగా చేస్తుంది.

A. తీగలను అనుసంధానించడం (ఉదాహరణకు, రాగి ప్రసరణ లైన్లు)

B. సర్క్యూట్ ఫ్యూజులు (ఉదాహరణకు, లెడ్/టిన్ మిశ్రలోహం)

C. విద్యుత్ బల్బుల తంతువులు (ఉదాహరణకు, టంగ్స్టన్)

D. తాపన మూలకాలు (ఉదాహరణకు., నిక్రోమ్) ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q17** General Science

ఏ ప్రకటన విశ్వగురుత్వాకర్షణ నియమాన్ని సరిగ్గా వివరిస్తుంది?

A. గురుత్వాకర్షణ బలం(శక్తి) వస్తువుల మధ్య దూరంపై మాత్రమే ఆధారపడి ఉంటుంది తప్ప, వాటి ద్రవ్యరాశి మీద కాదు

B. వస్తువుల మధ్య దూరం పెరిగే కొద్దీ గురుత్వాకర్షణ బలం(శక్తి) పెరుగుతుంది

C. ద్రవ్యరాశుల లబ్దంతో గురుత్వాకర్షణ బలం(శక్తి) పెరుగుతుంది మరియు వాటి మధ్య దూరం యొక్క వర్గంతో తగ్గుతుంది ✓

D. వస్తువుల ద్రవ్యరాశి పెరిగినప్పుడు గురుత్వాకర్షణ బలం(శక్తి) తగ్గుతుంది

**Q18** General Science

క్రింది వాటిలో, మొక్కలలో నీటి రవాణాకు బాధ్యత వహించే సంక్లిష్ట శాశ్వత కణజాలం ఏది?

A. దారువు ✓

B. పారెన్‌కిమా(మృదు కణజాలం)

C. కోలెన్‌కిమా(స్థూలకోణ కణజాలం)

D. పోషక కణజాలం

**Q19** General Science

ఒక ఘన వస్తువును నీటిలో ముంచినప్పుడు ఏ రాశి తగ్గుతుంది?

A. దృశ్యమాన బరువు(అప్పరెంట్ వెయిట్) ✓

B. ద్రవ్యరాశి

C. సాంద్రత

D. ప్లవన బలం

**Q20** General Science

మూత్రపిండాలలో ఏర్పడిన మూత్రం ______గుండా ______ లోకి వెళుతుంది, అక్కడ అది విసర్జించబడే వరకు నిల్వ చేయబడుతుంది

A. మూత్ర మార్గం; మూత్రనాళాలు

B. నెఫ్రాన్లు; మూత్రమార్గం

C. మూత్రాశయం; మూత్రమార్గం.

D. మూత్ర నాళాలు; మూత్రాశయం ✓

**Q21** General Science

భూమి మరియు చంద్రుల మధ్య గురుత్వాకర్షణ శక్తి 'F' N అయితే, ఒకవేళ వాటి మధ్య దూరాన్ని రెట్టింపు చేస్తే, అప్పుడు భూమికి మరియు చంద్రునికి మధ్య ఉండే బలం ఎంత అవుతుంది? (అన్ని ఇతర పారామితులను అలాగే ఉంచండి.)

A. 4F

B. 2F

C. F/4 ✓

D. F/2

**Q22** General Science

మానవ ప్రేగులలో శోషణ కోసం ప్రధానంగా ప్రత్యేకత కలిగిన ఎపిథిలియల్(ఉపకళా) కణజాల రకం ఏది?

A. స్తరిత పొలుసుల ఉపకళా కణజాలం(స్ట్రాటిఫైడ్ స్క్వామస్ ఎపిథిలియం)

B. సరళ స్తంభాకార ఉపకళా కణజాలం(సింపుల్ కాలమ్నర్ ఎపిథిలియం) ✓

C. సరళ ఘనాకార ఉపకళా కణజాలం(సింపుల్ క్యూబాయిడల్ ఎపిథిలియం)

D. సరళ పొలుసుల ఉపకళా కణజాలం(సింపుల్ స్క్వామస్ ఎపిథిలియం)

**Q23** General Science

క్రింది వాటిలో, ద్వంద్వ రసాయన వియోగ చర్యకి ఉదాహరణ ఏది?

A. $Na_2SO_4 + BaCl_2 \rightarrow BaSO_4 + 2NaCl$ ✓

B. $2H_2 + O_2 \rightarrow 2H_2O$

C. $CaCO_3 \rightarrow CaO + CO_2$

D. $Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$

**Q24** General Science

ప్రజలు రకరకాల ఆహార పదార్థాలు తిన్నప్పటికీ, ఇంకా వారు హానికరమైన రసాయన అవశేషాలను గ్రహించే అవకాశం ఉంది. దీనికి కారణం ____________.

A. ఆహార ధాన్యాలు మట్టి నుండి ఉపయోగకరమైన రసాయనాలను మాత్రమే శోషిస్తాయి

B. వంట చేసేటప్పుడు పురుగుమందులు పూర్తిగా నాశనం అవుతాయి

C. బయో మాగ్నిఫికేషన్(జైవిక ఆవర్ధనం) ద్వారా రసాయనాలు నిలిచి ఉంటాయి మరియు పేరుకుపోతాయి ✓

D. అన్ని మొక్కలు సహజ పురుగుమందులను ఉత్పత్తి చేస్తాయి

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q25** General Science

ఇచ్చిన యానకంలో 220 Hz పౌనఃపున్యం మరియు వేగం 440 m/s ఉన్న ధ్వని తరంగం యొక్క తరంగదైర్ఘ్యం ఎంత?

A. 2 m ✓

B. 0.5 m

C. 220 m

D. 440 m

**Q26** General Science

కచేరీ హాళ్లలో వక్ర పైకప్పులను(సీలింగులు) ఉపయోగించడానికి ప్రధాన కారణం ఏమిటి?

A. శబ్దాన్ని అడ్డుకోవడానికి

B. ధ్వనిని సమానంగా పరావర్తనం చెందించుటకు ✓

C. ధ్వనిని శోషించడానికి

D. హాలును అలంకరించడానికి

**Q27** General Science

ఇచ్చిన ప్రకటనలకు సంబంధించి సరైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి

ప్రకటన 1: అవలంబనాలు కాంతిని పరిక్షేపణం చేస్తాయి.
ప్రకటన 2: కణాలు స్థిరపడినప్పుడు, అవి కాంతిని ఎంతమాత్రమూ పరిక్షేపణం చెందించవు

A. ప్రకటన 1 సత్యం మరియు ప్రకటన 2 అసత్యం

B. రెండు ప్రకటనలు సత్యం, మరియు 2వ ప్రకటన 1వ ప్రకటనను వివరిస్తుంది

C. ఈ రెండు ప్రకటనలు అసత్యాలు

D. రెండు ప్రకటనలు సత్యం, కానీ 2వ ప్రకటన 1వ ప్రకటనను వివరించదు ✓

**Q28** General Science

క్రింది పరిస్థితులలో ఏది సున్నా త్వరణాన్ని ప్రదర్శిస్తుంది?

A. విమానం టేకాఫ్ అవడం

B. సరళ రహదారిపై స్థిరమైన వేగంతో కదులుతున్న కారు ✓

C. వేగంగా వెళ్తున్న రైలు

D. ఊర్ధ్వదిశగా పైకి విసరబడిన బంతి

**Q29** General Science

ఏకరీతి వేగంతో కదులుతున్న ఒక వస్తువు కోసం, దాని వేగం-కాలం గ్రాఫ్ యొక్క ఎత్తు కాలంతో స్థిరంగా ఉంటుంది. దీని ఫలితంగా గ్రాఫ్ ___________ అవుతుంది.

A. నిలువు రేఖ

B. వక్రరేఖ

C. మూలబిందువు గుండా వెళ్ళే సరళ రేఖ

D. x-అక్షానికి సమాంతరంగా సరళ రేఖ ✓

**Q30** General Science

థామ్సన్ యొక్క పరమాణు నమూనా గురించి ఈ క్రింది ప్రకటనలలో ఏది సరైనది/సరైనవి?

ప్రకటన 1. ఒక పరమాణువు అనేది దానిలో ఎలక్ట్రాన్లు పొందుపరచబడివున్న ఒక ధనాత్మక ఆవేశం కలిగిన గోళాన్ని కలిగి ఉంటుంది.
ప్రకటన 2. కేంద్రకంలో ఉన్న న్యూట్రాన్ల వల్ల పరమాణువు ద్రవ్యరాశి ఏర్పడుతుంది.
ప్రకటన 3. ఈ నమూనా తరచుగా ఎలక్ట్రాన్లను పుచ్చకాయ విత్తనాలను సూచిస్తూ పోల్చబడుతుంది.

A. 2 మరియు 3 మాత్రమే

B. 1,2 మరియు 3 మాత్రమే

C. 1 మాత్రమే

D. 1 మరియు 3 మాత్రమే ✓

**Q31** General Science

ద్రావితం(సొల్యూట్) మరియు ద్రావణి(సాల్వెంట్) రెండింటి ద్రవ్యరాశులు రెట్టింపు చేస్తే, ద్రావణం యొక్క గాఢత (ద్రవ్యరాశి %):

A. సగం అవుతుంది

B. రెట్టింపు అవుతుంది

C. ఒకేలా ఉంటుంది ✓

D. 25% పెరుగుతుంది

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q32** General Science

ఒక స్ట్రెయిట్ కరెంట్ క్యారీయింగ్ వైర్(విద్యుత్ప్రవాహం కలిగివున్న ఒక ఋజు తీగ) చుట్టూ ఉన్న అయస్కాంత క్షేత్ర రేఖ నమూనాకు సంబంధించి, ఈ క్రింది ప్రకటన(లు)ల్లో ఏది/వి సరైనది/వి?

(i) కరెంట్ క్యారీయింగ్ వైర్(విద్యుత్ప్రవాహం కలిగివున్న ఒక తీగ) చుట్టూ ఉన్న అయస్కాంత క్షేత్ర రేఖలు ఏకకేంద్రీయ వృత్తాల రూపంలో ఉంటాయి.
(ii) కరెంట్ క్యారీయింగ్ వైర్(విద్యుత్ప్రవాహం కలిగివున్న ఒక తీగ) చుట్టూ ఉన్న అయస్కాంత క్షేత్ర రేఖలు వివిధ బిందువుల వద్ద ఖండించుకుంటాయి.
(iii) తీగ నుండి దూరంగా కదులుతున్నప్పుడు అయస్కాంత క్షేత్ర రేఖలు ఒకదానికొకటి మరింత దూరంగా కదులుతాయి.

A. (ii) మాత్రమే

B. (ii) మరియు (iii) రెండూ

C. (i) మాత్రమే

D. (i) మరియు (iii) రెండూ ✓

**Q33** General Science

చల్లటి నీటిలో కాల్షియం మెటల్ యొక్క శుభ్రమైన స్ట్రిప్ జోడించబడుతుంది మరియు చర్య గమనించబడుతుంది. సోడియం మరియు మెగ్నీషియంతో పోలిస్తే, ఈ క్రింది ప్రకటనలలో ఏది కాల్షియం యొక్క క్రియాశీలతను మరియు ఏర్పడిన క్రియాజన్యాల స్వభావాన్ని సరిగ్గా వివరిస్తుంది?

A. కాల్షియం హైడ్రాక్సైడ్ మరియు హైడ్రోజన్ వాయువును ఏర్పరుస్తూ, కాల్షియం సోడియం లాగా తీవ్రంగా చర్యని జరుపుతుంది.

B. కాల్షియం ఆక్సైడ్ మరియు హైడ్రోజన్ వాయువును ఏర్పరుస్తూ, కాల్షియం చల్లటి నీటితో కాకుండా ఆవిరితో మాత్రమే చర్య జరుపుతుంది.

C. కాల్షియం హైడ్రాక్సైడ్ మరియు హైడ్రోజన్ వాయువును ఏర్పరుస్తూ, కాల్షియం సోడియం కంటే తక్కువ తీవ్రంగా కానీ మెగ్నీషియం కంటే ఎక్కువ తీవ్రంగా చర్యని జరుపుతుంది. ✓

D. కాల్షియం ఆక్సైడ్ మరియు ఆక్సిజన్ వాయువును ఏర్పరుస్తూ కాల్షియం చల్లటి నీటితో నెమ్మదిగా చర్య జరుపుతుంది.

**Q34** General Science

క్రింది వాటిలో, కిరణజన్య సంయోగక్రియలో ఎడారి మొక్కల అనుసరణ(అడాప్టేషన్)ను ఏది సరిగ్గా వివరిస్తుంది?

A. రాత్రిపూట ప్రాణవాయువు గ్రహించబడుతుంది, పగటిపూట కార్బన్ డయాక్సైడ్ విడుదల అవుతుంది

B. నీటి నష్టాన్ని తగ్గించడానికి మాత్రమే కిరణజన్య సంయోగక్రియ రాత్రి సమయానికి పరిమితం చేయబడింది

C. కార్బన్ డయాక్సైడ్ అప్‌టేక్(గ్రహణం) రాత్రి సమయంలో జరుగుతుంది మరియు కార్బోహైడ్రేట్లు పగటిపూట సంశ్లేషణ చేయబడతాయి ✓

D. కాంతి శక్తి రాత్రి సమయంలో సంగ్రహించబడుతుంది మరియు పగటిపూట ఉపయోగం కోసం పిండిపదార్థంగా మార్చబడుతుంది

**Q35** General Science

ఈ క్రింది ప్రకటనలను జాగ్రత్తగా చదివి, సరైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి

ప్రకటన 1: హోమోలాగస్(సమజాత) శ్రేణిలోని మూలకాలు(మెంబర్స్) a $-CH_2-$సమూహంతో విభేదిస్తాయి(భిన్నంగా ఉంటాయి).
ప్రకటన 2: ఒక హోమోలాగస్(సమజాత) శ్రేణిలోని ప్రతి వరుస మూలకం(మెంబర్) అణు ద్రవ్యరాశిలో మునుపటి దానికంటే కంటే 12 u వేరుగా ఉంటుంది.

A. రెండు ప్రకటనలు నిజమైనవి కానీ ప్రకటన 2 అనేది ప్రకటన 1 యొక్క సరైన వివరణ కాదు

B. రెండు ప్రకటనలు నిజమైనవి మరియు ప్రకటన 2 అనేది ప్రకటన 1 యొక్క సరైన వివరణ

C. ఈ రెండు ప్రకటనలు అసత్యాలు.

D. ప్రకటన 1 నిజం కానీ ప్రకటన 2 అసత్యం ✓

**Q36** General Science

ఏ సంధాయక కణజాలం బాహ్య చెవి, ముక్కు కొన మరియు పొడవైన ఎముకల చివరలు(ఫ్రేంవర్క్)ను ఏర్పరుస్తుంది?

A. మృదులాస్థి(కార్టిలేజ్) ✓

B. అడిపోస్ కణజాలం

C. ఏరియోలార్ కణజాలం

D. ఎముక

**Q37** General Science

మొక్కలు ప్రధానంగా________నుండి స్థూల-పోషకాలను మరియు ________ నుండి చిన్న పరిమాణంలో సూక్ష్మ-పోషకాలను పొందుతాయి

A. సూర్యరశ్మి; ఖనిజాలు

B. గాలి; నీరు

C. నీరు; ఇసుక

D. మృత్తిక; మృత్తిక ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q38** General Science

ఒక కారులో రియర్-వ్యూ మిర్రర్‌గా ఉపయోగించే ఒక కుంభాకార దర్పణం యొక్క వక్రతా వ్యాసార్థం 4.00 m. ఒక బస్సు ఆ దర్పణానికి ముందు 6.00 m దూరంలో ఉన్నట్లయితే, ఏర్పడే ప్రతిబింబం యొక్క స్థానం మరియు స్వభావం ఏమిటి?

A. ప్రతిబింబం దర్పణం ముందు 3.0 m దూరంలో ఏర్పడుతుంది.

B. ప్రతిబింబం దర్పణం వెనుక 1.2 m దూరంలో ఏర్పడుతుంది.

C. ప్రతిబింబం దర్పణం వెనుక 3.0 m దూరంలో ఏర్పడుతుంది.

D. ప్రతిబింబం దర్పణం వెనుక 1.5 m దూరంలో ఏర్పడుతుంది. ✓

**Q39** General Science

సంకేతం 'B' ఏ మూలకాన్ని సూచిస్తుంది?

A. బెరియమ్(Barium)

B. బోరాన్(Boron) ✓

C. బెరిలియమ్(Beryllium)

D. బ్రోమైన్(Bromine)

**Q40** General Science

ఇవ్వబడిన సర్క్యూట్ చిహ్నం దేనిని సూచిస్తుంది?



A. ఒక తీగ

B. వేరియబుల్ రెసిస్టెన్స్ లేదా రియోస్టాట్ ✓

C. మూసి ఉన్న స్థితిలో ఉన్న స్విచ్

D. ఒక బ్యాటరీ

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

## General Science

40 Questions • Answer Key

**Q1** General Science

ఈ క్రింది వాటిలో విచ్ఛిత్తి ద్వారా ప్రత్యుత్పత్తి **చేయనిది ఏది** ?

A. అమీబా

B. పారమేషియం

C. హైడ్రా ✓

D. లీష్మానియా

**Q2** General Science

ఏ వివరణ పరిపక్వం చెందిన కాండం యొక్క పిథ్(దవ్వ)లోని పారెన్‌కిమా(మృదు కణజాలం) కణాలను సరిగ్గా వర్గీకరిస్తుంది?

A. స్క్లెరెన్‌కిమా(దృఢకణ సంతతి) తంతువులు ఒక రక్షణ స్థూపంని ఏర్పరుస్తాయి

B. నిల్వ కోసం పెద్ద, వదులుగా ఏర్పాటు చేయబడిన జీవ కణాలు ✓

C. మద్దతు మరియు ప్రసరణలో సహాయపడే గట్టిగా ప్యాక్ చేయబడిన నిర్జీవ కణాలు

D. యాంత్రిక బలం కోసం మందపాటి కవచాల(గోడల) లిగ్నిఫైడ్ కణాలు

**Q3** General Science

కోళ్ల పెంపకంలో బ్రాయిలర్లను లేయర్ల నుండి వేరుపరచునది ఏది?

A. లేయర్లను మాంసం కోసం పెంచుతారు; గుడ్ల కోసం బ్రాయిలర్లు

B. బ్రాయిలర్లు మాత్రమే గుడ్లు పెడతాయి

C. బ్రాయిలర్లను మాంసం కోసం పెంచుతారు; లేయర్లను గుడ్ల కోసం పెంచుతారు ✓

D. రెండింటినీ మాంసం మరియు గుడ్ల కోసం సమానంగా పెంచుతారు.

**Q4** General Science

పురుగుమందులు వంటి రసాయనాలు ఆహార గొలుసుల్లోకి ప్రవేశించి, అధిక స్థాయిలో ఎక్కువ గాఢతను పొందినప్పుడు, ఈ ప్రక్రియను ____ అంటారు.

A. జైవిక వృద్ధీకరణం ✓

B. జీవఅధోకరణం

C. కిరణజన్య సంయోగక్రియ

D. యూట్రోఫికేషన్

**Q5** General Science

ద్రవ్యరాశి రెట్టింపు చేయబడి, g(గురుత్వాకర్షణ స్థిరాంకం) అనేది స్థిరంగా ఉంటే, బరువు ________ అవుతుంది.

A. అలాగే ఉంటుంది

B. సగం అవుతుంది

C. రెట్టింపు అవుతుంది ✓

D. నాలుగు రెట్లు అవుతుంది

**Q6** General Science

క్రింది లవణాలలో ఏది నీటిలో కరిగినప్పుడు ఒక తటస్థ ద్రావణాన్ని ఉత్పత్తి చేస్తుంది?

A. అమ్మోనియం క్లోరైడ్ (NH4Cl)

B. సోడియం క్లోరైడ్ (NaCl) ✓

C. పొటాషియం హైడ్రాక్సైడ్ (KOH)

D. సోడియం అసిటేట్ (CH3COONA)

**Q7** General Science

ఏకరీతి చలనంలోని వస్తువు యొక్క దూరం-కాలం గ్రాఫ్ గురించి ఈ క్రింది వాటిలో ఏది అసత్యం?

(i) దూరం-కాలం గ్రాఫ్ యొక్క వాలు వస్తువు యొక్క త్వరణాన్ని ఇస్తుంది
(ii) గ్రాఫ్ యొక్క వాలు ఎంత తక్కువగా ఉంటే వస్తువు అంత నెమ్మదిగా కదులుతుంది
(iii) ఈ గ్రాఫ్ క్రింద ఉన్న ఏరియా(ప్రాంతం) వస్తువు యొక్క వేగాన్ని ఇస్తుంది

A. (i) మరియు (iii) రెండూ ✓

B. (iii) మాత్రమే

C. (ii) మాత్రమే

D. (i) మరియు (ii) రెండూ

**Q8** General Science

మైటోకాండ్రియా వాటి స్వంత ప్రోటీన్లలో కొన్నింటిని ఉత్పత్తి చేయడానికి ఏ ప్రత్యేక లక్షణం అనుమతిస్తుంది?

A. అవి వాటి స్వంత DNA మరియు రైబోజోమ్లను కలిగి ఉంటాయి ✓

B. వాటి బయటి పొర సూక్ష్మరంధ్రాలుగలదిగా ఉంటుంది

C. వాటికి రెండు పొరలు ఉంటాయి

D. అవి ATPని ఉత్పత్తి చేస్తాయి

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

**Q9** General Science

పరమాణువు పరిమాణానికి సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.

ప్రకటన 1: ఒక పరమాణువు యొక్క పరిమాణం సుమారు 0.1 nm నుండి 0.5 nm పరిధిలో ఉంటుంది.
ప్రకటన 2: ఆవర్తన పట్టిక యొక్క పీరియడ్‌లో మనం ఎడమ నుండి కుడికి కదులుతున్నప్పుడు పరమాణు పరిమాణం పెరుగుతుంది.
ప్రకటన 3: హైడ్రోజన్ పరమాణువు యొక్క వ్యాసార్ధం సుమారు $10^{-10}$ మీటర్లు ఉంటుంది.
పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది సరైనది/సరైనవి?

A. 2 మరియు 3 మాత్రమే
B. 1 మరియు 3 మాత్రమే ✓
C. 1,2 మరియు 3 మాత్రమే
D. 1 మరియు 2 మాత్రమే

**Q10** General Science

వృత్తాకార మార్గంలో స్థిరమైన వేగంతో ప్రయాణించే సైక్లిస్ట్ ఏ రకమైన చలనానికి ఒక ఉదాహరణ?

A. సమ వృత్తాకార చలనం ✓
B. ఆసిలేటరీ(డోలన) చలనం
C. రేఖీయ చలనం
D. అసమరీతి చలనం

**Q11** General Science

ఒక ధ్వని జనకం 50 Hz పౌనఃపున్యం కలిగి ఉన్నచో, ఇది ఒక నిమిషంలో ఎన్ని కంపనాలను పూర్తి చేస్తుంది?

A. 3000 ✓
B. 50
C. 600
D. 5000

**Q12** General Science

200 m ఎత్తులో ఉన్న భవనం పై నుండి 20 kg ద్రవ్యరాశి గల ఒక దిమ్మెను పడేస్తారు. ఆ దిమ్మె ఎంత వేగంతో నేలను తాకుతుంది? (g = 10 $m/s^2$ విలువను తీసుకోండి)

A. 20√10 m/s ✓
B. 20√5 m/s
C. 40 m/s.
D. 20 m/s.

**Q13** General Science

థామ్సన్ యొక్క పరమాణు నమూనాలో ఎలక్ట్రాన్ల అమరికను ఉత్తమంగా వివరించే ప్రకటన ఏది?

A. పరమాణువు ఉపరితలంపై మాత్రమే ఎలక్ట్రాన్లు కనిపిస్తాయి
B. ఎలక్ట్రాన్లు కేంద్రకం చుట్టూ తిరుగుతాయి
C. ఎలక్ట్రాన్లు పరమాణువు మధ్యలో ఉంటాయి
D. ఎలక్ట్రాన్లు ధనాత్మకంగా ఆవేశితమైన గోళంలో పొందుపరచబడి ఉంటాయి. ✓

**Q14** General Science

ఒక తోటమాలి ఒక తోటలో అరటి తొక్కలు, వార్తాపత్రిక, పత్తి వస్త్రం, ప్లాస్టిక్ సీసా మరియు లోహపు చెంచా అనే ఐదు వేర్వేరు పదార్థాలను ఖననం చేశాడు. అతను ఖననం చేసిన పదార్థాలలో ఎన్ని జీవఅధోకరణం చెందేవి?

A. ఒకటి
B. మూడు ✓
C. నాలుగు
D. రెండు

**Q15** General Science

ఒక ఆల్కేన్ యొక్క అణు ద్రవ్యరాశి **44** అయితే అప్పుడు దాని అణు సూత్రం:

A. $CH_4$
B. $C_4H_{10}$
C. $C_2H_6$
D. $C_3H_8$ ✓

**Q16** General Science

ఒక సజాతీయ మిశ్రమంలో, ద్రావిత(సొల్యూట్) కణాల పరిమాణం సాధారణంగా ఇలా ఉంటుంది:

A. 1 nm కంటే తక్కువ ✓
B. 1 nm మరియు 1000 nm మధ్య.
C. 1 µm కంటే పెద్దది
D. మామూలు కంటితో చూడగలిగేంత

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q17** General Science

ఫ్లెమింగ్ యొక్క ఎడమ చేతి నియమం గురించి క్రింది వాటిలో ఏది సత్యం?

A. బొటనవేలు కరెంట్ దిశలో మరియు మధ్య వేలు అయస్కాంత క్షేత్రం దిశలో చూపిస్తే, చూపుడు వేలు బలం యొక్క దిశను చూపుతుంది.

B. ఇది ఎలక్ట్రిక్ సర్క్యూట్లలో మాత్రమే ఉపయోగించబడుతుంది మరియు మోటార్లు లేదా లౌడ్ స్పీకర్ల వంటి పరికరాలలో కాదు

C. చూపుడు వేలు అయస్కాంత క్షేత్రం దిశలో మరియు మధ్య వేలు కరెంట్ దిశలో చూపిస్తే, బొటనవేలు వాహకంపై చలనం లేదా బలం యొక్క దిశను చూపుతుంది ✓

D. బొటనవేలు బలం దిశలో మరియు చూపుడు వేలు కరెంట్ దిశలో ఉంటే, మధ్య వేలు అయస్కాంత క్షేత్రం యొక్క దిశను చూపుతుంది

**Q18** General Science

1000 kg ద్రవ్యరాశి కలిగి, 20 m/s వేగంతో ప్రయాణిస్తున్న ఒక కారు, బ్రేకులు వేసిన 10 s తర్వాత నిశ్చల స్థితికి వచ్చినచో, బ్రేకుల ద్వారా ప్రయోగించబడిన బలం విలువ ఎంత?

A. - 2000 N ✓

B. - 5000 N

C. - 500 N

D. - 200 N

**Q19** General Science

ఈ క్రింది ప్రకటనలలో ఏది కృత్రిమ మూత్రపిండంలో డయాలసిస్ యొక్క పని సూత్రాన్ని సరిగ్గా వివరిస్తుంది?

A. డయాలసిస్ ప్రక్రియలో, అధిక పీడనాన్ని ఉపయోగించి రక్తంలోని వ్యర్థాలను డయలైజింగ్ ద్రవంలోకి పంపించడం జరుగుతుంది.

B. డయాలసిస్ క్రియాశీల రవాణా ద్వారా రక్తం నుండి నత్రజని వ్యర్థాలను తొలగిస్తుంది

C. పాక్షిక పారగమ్య త్వచం అంతటా వ్యాప్తి చెందడం ద్వారా రక్తం నుండి వ్యర్థాలను డయాలసిస్ తొలగిస్తుంది ✓

D. డయాలసిస్ సాధారణ మూత్రపిండాల మాదిరిగానే అవసరమైన పోషకాలు మరియు లవణాలను తిరిగి గ్రహిస్తుంది

**Q20** General Science

UV కాంతి కింద క్లోరిన్ ($Cl_2$) తో మీథేన్ ($CH_4$) యొక్క ప్రతిక్షేపక చర్యలో, ఏర్పడు మొదటి క్రియాజన్యం ఏమిటి?

A. డైక్లోరోమీథేన్ (CH2Cl2)

B. మిథైల్ క్లోరైడ్ (CH3Cl) ✓

C. క్లోరోమీథేన్ (CH3Cl)

D. కార్బన్ టెట్రాక్లోరైడ్ (CCl4)

**Q21** General Science

కింద పేర్కొన్న అన్ని విధులు జైలమ్(దారువు) కణజాలం యొక్క వివిధ కాంపొనెంట్ల ద్వారా నిర్వహించబడతాయి, **ఒక్కటి తప్ప**:

A. నీరు మరియు ఖనిజాలను నిలువుగా రవాణా చేయడం

B. పత్రాల నుండి ఆహారాన్ని రవాణా చేయడం ✓

C. యాంత్రిక మద్దతు అందించడం

D. ఆహారాన్ని నిల్వ చేయడం

**Q22** General Science

ఇచ్చిన సారూప్యతను పూర్తి చేయడానికి ఒక పదాన్ని ఎంచుకోండి.

ద్విధావిచ్ఛిత్తి(బైనరీ ఫిషన్) : బ్యాక్టీరియా ::
ఫ్రాగ్మెంటేషన్(ముక్కలగుట) : _)__________

A. పక్షులు

B. క్షీరదాలు

C. కీటకాలు

D. ఆల్గే(శైవలాలు) ✓

**Q23** General Science

పదార్థాలను (వాయువులను) ఒక సున్నితమైన పొర గుండా రవాణా చేయడానికి రూపొందించబడిన, అత్యంత సన్నని, చదునైన ఉపకళా(ఫ్లాట్ ఎపిథీలియల్) కణాల ఏక పొరను శరీరంలో ఏ భాగంలో మీరు చూడగలరని ఆశిస్తారు?

A. గ్యాస్ మార్పిడి కోసం ఊపిరితిత్తుల వాయుకోశ(లంగ్ ఆల్వియోలి) లైనింగ్ ✓

B. యాంత్రిక మద్దతు కోసం మూత్రపిండ నాళికల లైనింగ్

C. చర్మం, చిరిగిపోకుండా నివారించడానికి

D. శోషణ కోసం ప్రేగు లోపలి పొర

**Q24** General Science

క్రింది వాటిలో కార్బన్ యొక్క వెర్సటాలిటీ(బహుముఖ రూపాంతరత)కి ఒక కారణం **కానిది** ఏది?

A. అయానిక్ బంధాల నిర్మాణం ✓

B. క్యాటెనేషన్(శృంఖల ధర్మం)

C. ఏక, ద్వి మరియు త్రిక బంధాలను ఏర్పరుచుకునే సామర్థ్యం

D. టెట్రావలెన్సీ(చతుస్సంయోజనీయత)

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

**Q25** General Science

ఒక కటకం ద్వారా కాంతి కిరణాలు వంగే పరిమాణం(ఎక్స్టెంట్ ఆఫ్ బెండింగ్) దాని __________ పరంగా వ్యక్తీకరించబడుతుంది .

A. ప్రతిబింబ దూరం

B. అపెర్చర్

C. ఆవర్ధనం

D. సామర్థ్యం ✓

**Q26** General Science

క్రింది అలోహాలలో, దాని క్రిస్టల్ లాటిస్(స్ఫటిక జాలిక)లో డీలోకలైజ్డ్ ఎలక్ట్రాన్ల ఉనికి వల్ల ఘన స్థితిలో ఉత్తమ విద్యుత్ వాహకంగా ఏది ఉంటుంది?

A. సల్ఫర్

B. గ్రాఫైట్ ✓

C. ఫాస్ఫరస్

D. అయోడిన్

**Q27** General Science

నీటిపారుదలలో చెక్-డ్యామ్స్ యొక్క ప్రాథమిక లక్ష్యం_____________.

A. ఫ్యాక్టరీ కార్యకలాపాల కోసం నది నీటిని ఛానల్ చేయడం

B. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంచడం ✓

C. ఎగువ మట్టి కోతను మరింత తీవ్రతరం చేయడం

D. మట్టి నాణ్యతను తగ్గించడం

**Q28** General Science

నాలుగు పరీక్ష గొట్టాలలో $CuSO_4$, $MgSO_4$, $ZnSO_4$ మరియు $AgNO_3$ ద్రావణాలు ఉంటాయి. ఒక విద్యార్థి ప్రతి పరీక్ష గొట్టానికి జింక్ లోహాన్ని జోడిస్తాడు. ఏ పరీక్ష గొట్టం(ల)లో ఒక చర్య సంభవిస్తుంది?

A. CuSO4 మాత్రమే

B. $ZnSO_4$ మాత్రమే

C. CuSO4 మరియు AgNO3 మాత్రమే ✓

D. అన్ని ద్రావణాలతో

**Q29** General Science

ఒక ఎలక్ట్రిక్ ఓవెన్‌ను 100 V వద్ద ఆపరేట్ చేసినపుడు దాని పవర్ 1200 W ఉంటుంది. అయితే ఆ ఓవెన్ ద్వారా ప్రవహించే కరెంట్ ఎంత?

A. 8 A

B. 1.2 A

C. 0.08 A

D. 12 A ✓

**Q30** General Science

తెల్లని కాంతి ఒక గాజు పట్టకంపై ఏటవాలుగా పతనం చెందినప్పుడు, కింది ప్రకటనలలో ఏది/ఏవి **అసత్యం**?

(i) ఎరుపు రంగు కనిష్ఠ విచలనానికి లోనవుతుంది.
(ii) పట్టకం గుండా ప్రయాణించేటప్పుడు ఊదా రంగు యొక్క వేగం అతి తక్కువగా ఉంటుంది
(iii) ఆకుపచ్చ రంగు యొక్క వక్రీభవన గుణకం ఊదా రంగు కంటే ఎక్కువగా ఉంటుంది.
(iv) ఎరుపు రంగు యొక్క వక్రీభవన గుణకం నీలి రంగు కంటే ఎక్కువగా ఉంటుంది.

A. (ii) మరియు (iii) రెండూ

B. (i) మరియు (ii) రెండూ

C. (i) మరియు (iv) రెండూ

D. (iii) మరియు (iv రెండూ ✓

**Q31** General Science

న్యూటన్ మొదటి గమన నియమం _________ భావనను వివరిస్తుంది.

A. సమతుల్య(బ్యాలెన్స్డ్) బలాలు ✓

B. నిరంతర త్వరణం

C. నికర బలం సున్నా కాకపోవడం

D. ద్రవ్యవేగంలో మార్పు

**Q32** General Science

SONAR సాంకేతికత అల్ట్రాసౌండ్‌ని _________ కి ఉపయోగిస్తుంది.

A. నీటి అడుగున ఉన్న వస్తువులను గుర్తించడానికి ✓

B. అధిక ఉష్ణోగ్రతలను ఉత్పత్తి చేయడానికి

C. వాతావరణ పీడనాన్ని కొలవడానికి

D. ఎలక్ట్రిక్ కరెంట్‌ని కొలవడానికి

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q33** General Science

ద్రవ్యరాశి సంఖ్య గురించి ఏ ప్రకటన సత్యం?

A. ఇది ఒక పరమాణువులోని ఎలక్ట్రాన్ల సంఖ్యకు సమానం

B. ఇది ఒక పరమాణువులోని ప్రోటాన్లు మరియు న్యూట్రాన్ల మొత్తం ✓

C. ఇది ఒక పరమాణువులోని ప్రోటాన్లు మరియు ఎలక్ట్రాన్ల మొత్తం సంఖ్య

D. ఇది ఎల్లప్పుడూ పరమాణు సంఖ్యకు రెట్టింపు ఉంటుంది

**Q34** General Science

ప్లాస్మా త్వచం యొక్క ప్రధాన విధి ఏమిటనగా:

A. ATP సంశ్లేషణకు కేంద్రంగా పనిచేస్తుంది.

B. దృఢమైన మద్దతును అందించి మరియు కణాల వాపును నివారించడం

C. కణం అంతటా పదార్థాల కదలికను క్రమబద్ధం చేయడం ✓

D. కణం యొక్క జన్యు పదార్థాన్ని నిల్వ చేయడం

**Q35** General Science

క్రింది వాటిలో, ఆర్కిమెడీస్ సూత్రం యొక్క అనువర్తనం **కానిది** ఏది?

A. లాక్టోమీటర్లు

B. హైడ్రోమీటర్లు

C. జలాంతర్గాముల రూపకల్పన

D. స్పీడోమీటర్లు ✓

**Q36** General Science

ఈ క్రింది వాటిలో ఏది సర్క్యూట్ రేఖాచిత్రంలో 'V' అక్షరంతో ఉన్న వృత్తం ద్వారా సూచించబడుతుంది?

A. అస్థిర నిరోధకత

B. వోల్ట్‌మీటర్ ✓

C. వోల్టేజ్ రెగ్యులేటర్

D. వాక్యూమ్ డయోడ్

**Q37** General Science

రసాయన పరిశ్రమలలో, బ్లీచింగ్ పౌడర్ ప్రధానంగా ఇలా పనిచేస్తుంది:

A. ఒక ఉత్ప్రేరకం

B. తటస్థీకరణ ఏజెంట్

C. క్షయకరణ ఏజెంట్

D. ఒక ఆక్సీకరణ ఏజెంట్ ✓

**Q38** General Science

సారూప్యతను పూర్తి చేయడానికి ఒక పదాన్ని ఎంచుకోండి

ఆక్సాన్(తాంత్రికాక్షం) : ఒకే సుదీర్ఘ ప్రక్రియ :: డెండ్రైట్(శాఖాయుత): ______________

A. రక్షక సంధాయక కణజాలం

B. వేగవంతమైన ఉద్దీపన ప్రసరణ

C. కేంద్రకంతో కూడిన కణ దేహం

D. అనేక చిన్న, శాఖల(బ్రాంచ్) భాగాలు ✓

**Q39** General Science

1. రెండు సజల ద్రావణాలు చర్య జరిపి ఒక కరగని ఘనపదార్థాన్ని ఏర్పరచినప్పుడు అవక్షేప చర్య జరుగుతుంది.
2. ఏర్పడిన ఘనపదార్థాన్ని అవక్షేపం అంటారు.
3. అన్ని అవక్షేప చర్యలలో ఆమ్లాలు మరియు క్షారాలు మాత్రమే ఉంటాయి.

పైన పేర్కొన్న ప్రకటనలలో ఏది సరైనది?

A. 1,2 మరియు 3

B. 1 మరియు 2 మాత్రమే ✓

C. 1 మరియు 3 మాత్రమే

D. 2 మరియు 3 మాత్రమే

**Q40** General Science

ఒక విద్యార్థి బీకర్‌లో ఇసుక, ఉప్పు మరియు నీటిని కలిపి బాగా కదిలించాడు. కొంత సమయం తర్వాత, ఏమి గమనించబడుతుంది?

A. ఇసుక అడుగున స్థిరపడుతుంది, ఉప్పు నీటిలో కరుగుతుంది. ✓

B. అన్ని పదార్థాలు పూర్తిగా కరిగి, స్పష్టమైన ద్రావణాన్ని ఏర్పరుస్తాయి.

C. ఇసుక మరియు ఉప్పు రెండూ కరగకుండానే ఉంటాయి, రెండు విభిన్న పొరలను ఏర్పరుస్తాయి.

D. ఇసుక నీటిలో శాశ్వతంగా నిలిచి (సస్పెండ్ చేయబడి) ఉంటుంది, మిశ్రమాన్ని క్లౌడీ గా చేస్తుంది.

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

## General Science

40 Questions • Answer Key

**Q1** General Science

ఇనుమును తుప్పు(రస్టింగ్) పట్టకుండా కాపాడటానికి దానిపై జింక్ పొరతో కోటింగ్ వేసే పద్ధతి ఏది?

A. టిన్నింగ్
B. ఎలక్ట్రోప్లేటింగ్
C. పెయింటింగ్
D. గాల్వనైజేషన్ ✓

**Q2** General Science

ఇచ్చిన ప్రకటనలకు సంబంధించి సరైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి

ప్రకటన 1: లోహాలు మరియు అలోహాలు ఎలక్ట్రాన్లను పంచుకోవడం ద్వారా చర్యనొందుతాయి
ప్రకటన 2: వాటి మధ్య ఏర్పడిన బంధం సమయోజనీయమైనది(కోవాలెంట్)

A. ప్రకటన 1 సత్యం; ప్రకటన 2 అసత్యం
B. ఈ రెండు ప్రకటనలు సత్యం
C. ఈ రెండు ప్రకటనలు అసత్యాలు ✓
D. ప్రకటన 1 అసత్యం; ప్రకటన 2 సత్యం

**Q3** General Science

సారూప్యతను పూర్తి చేయడానికి ఒక పదాన్ని ఎంచుకోండి.

అస్థిపంజర కండరం : నియంత్రిత(వాలంటరీ) :: కార్డియాక్ కండరం ______________

A. మల్టీన్యూక్లియేట్
B. సూక్ష్మరేఖాంకిత(స్ట్రైయిటెడ్)
C. శాఖరహిత(అన్-బ్రాంచ్డ్)
D. అసంకల్పిత(ఇన్-వాలంటరీ) ✓

**Q4** General Science

బహుకణ జీవిలోని కణాలు విస్తృత శ్రేణి ఆకారాలు మరియు పరిమాణాలను ఎందుకు ప్రదర్శిస్తాయి?

A. ప్రతి కణ రకం ఒకే జీవిలో వేర్వేరు జన్యువును కలిగి ఉంటుంది
B. వాటి ఆకృతి(స్ట్రక్చర్) నిర్దిష్ట విధులను నిర్వహించడానికి అనుగుణంగా ఉంటుంది ✓
C. కణ ఆకారం మరియు పరిమాణంలో వైవిధ్యం ఎటువంటి క్రియాత్మక ప్రాముఖ్యత లేకుండా సంభవిస్తుంది
D. కణ ఆకారం యాదృచ్ఛికంగా ఉంటుంది మరియు పనితీరుకు సంబంధం లేదు

**Q5** General Science

చాలా వరకు ఆహార గొలుసులు నాలుగు పోషక స్థాయిలను ఎందుకు మించవో క్రింది వాటిలో ఏది వివరిస్తుంది?

A. మాంసాహారులు శాకాహారులను మాత్రమే తింటాయి
B. పర్యావరణ వ్యవస్థలలో ఉత్పత్తిదారులు చాలా అరుదు
C. కేవలం 10% శక్తి మాత్రమే తదుపరి స్థాయికి వెళుతుంది ✓
D. డీకంపోజర్లు అన్ని జీవులను అధిక స్థాయిలలో వినియోగిస్తాయి

**Q6** General Science

ఆవేశిత కణం వృత్తాకార కరెంట్ లూప్ యొక్క అక్షానికి లంబంగా కదులుతుంది. కణం మీద బలం __________ఉంటుంది.

A. స్థానం మరియు గమనవేగంపై ఆధారపడి ఉంటుంది ✓
B. ప్రతిచోటా స్థిరంగా
C. ఎల్లప్పుడూ సున్నా
D. కేంద్రం వద్ద గరిష్టంగా

**Q7** General Science

ఒక వస్తువును భూమి నుండి ఒక నిర్దిష్ట ఎత్తుకు ____________ పైకి లేపడానికి చేసిన పనినే, ఆ ఎత్తులో ఉన్న ఆ వస్తువు యొక్క గురుత్వాకర్షణ స్థితి శక్తి అంటారు.

A. స్థిరమైన వేగంతో
B. వక్రమైన మార్గంలో
C. గురుత్వ(గ్రావిటీ) దిశలో
D. గురుత్వం(గ్రావిటీ)కి వ్యతిరేకంగా ✓

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

**Q8** General Science

ఐసోబార్ల గురించి ఏ ప్రకటన **తప్పు**?

A. ఇవి వేర్వేరు రసాయన ధర్మాలను కలిగి ఉంటాయి

B. అవి ఒకే ద్రవ్యరాశి సంఖ్యను కలిగి ఉంటాయి

C. అవి ఒకే సంఖ్యలో ప్రోటాన్లను కలిగి ఉంటాయి ✓

D. వాటి న్యూట్రాన్ల సంఖ్య భిన్నంగా ఉంటుంది

**Q9** General Science

హిల్ స్టేషన్లు వంటి ఎత్తైన ప్రదేశాలలో, 100 °C కంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద నీరు మరిగిపోతుంది, అయితే ప్రెషర్ కుక్కర్లో ఇది 100 ° C కంటే ఎక్కువగా మరిగిపోతుంది. ఈ క్రింది ప్రకటనలలో ఈ దృగ్విషయాన్ని ఏది సరిగ్గా వివరిస్తుంది?

A. వాతావరణ పీడనం పెరగడంతో ద్రవం యొక్క మరిగే స్థానం పెరుగుతుంది మరియు వాతావరణ పీడనం తగ్గడంతో తగ్గుతుంది ✓

B. సముద్ర మట్టంతో పోలిస్తే అధిక ఎత్తులో ఉన్న నీటి అణువులకు తక్కువ గతి శక్తి ఉంటుంది, కాబట్టి అవి తక్కువ ఉష్ణోగ్రత వద్ద మరిగిపోతాయి.

C. వాతావరణ పీడనం పెరగడంతో ద్రవం యొక్క మరిగే స్థానం తగ్గుతుంది మరియు వాతావరణ పీడనం తగ్గడంతో పెరుగుతుంది

D. ద్రవం యొక్క మరిగే స్థానం బాహ్య పీడనంపై ఆధారపడదు మరియు కేవలం ఉష్ణోగ్రతపై మాత్రమే ఆధారపడుతుంది.

**Q10** General Science

ఉల్లిపొర మరియు బుగ్గ కణాలను సూక్ష్మదర్శిని కింద గమనించినప్పుడు, తక్కువ రంగును గ్రహించి , అనేక కణాంగాలను కలిగి ఉండే భాగం ఏది?

A. కణజీవద్రవ్యం(సైటోప్లాజం) ✓

B. కణ గోడ మాత్రమే

C. కేంద్రకం

D. కణ పొర మాత్రమే

**Q11** General Science

నియంత్రిత పరిస్థితులలో క్లోరిన్ వాయువుకు కొంత సోడియం లోహాన్ని కలిపినప్పుడు, సోడియం క్లోరైడ్ ఉత్పత్తి చేసే తీవ్రమైన చర్య జరుగుతుంది. ఈ క్రింది ప్రకటనలలో ఏది క్రియాజన్యం(ప్రొడక్ట్) యొక్క స్థిరత్వానికి కారణాన్ని ఉత్తమంగా వివరిస్తుంది?

A. సోడియం క్లోరిన్ నుండి ఒక ఎలక్ట్రాన్‌ని పొందుతు, పరస్పర భాగస్వామ్యం ద్వారా తటస్థ అణువును ఏర్పరుస్తుంది.

B. సోడియం క్లోరిన్‌కి ఒక ఎలక్ట్రాన్‌ని దానం చేసి, బలమైన స్థిరవిద్యుత్ బలాలచే వ్యతిరేకంగా ఛార్జ్ చేయబడిన అయాన్లను ఏర్పరుస్తుంది. ✓

C. సోడియం మరియు క్లోరిన్ ఒక్కొక్కటి ఒక ఎలక్ట్రాన్ పంచుకుని, స్థిరమైన సమయోజనీయ బంధాన్ని ఏర్పరుస్తాయి.

D. సోడియం మరియు క్లోరిన్ రెండూ డీలోకలైజ్డ్ ఎలక్ట్రాన్లతో లోహ జాలకాన్ని(లాటిస్) ఏర్పరుచుకోవడం ద్వారా స్థిరత్వాన్ని సాధిస్తాయి

**Q12** General Science

m ద్రవ్యరాశి గల ఒక వస్తువు 5 m/s వేగంతో కదులుతున్నప్పుడు దాని గతి శక్తి 25 J. దాని వేగాన్ని రెట్టింపు చేసి 10 m/s కి పెంచితే, దాని గతి శక్తి ఎంత ఉంటుంది?

A. 125 J

B. 100 J ✓

C. 200 J

D. 50 J

**Q13** General Science

నిశ్చల స్థితిలో ఉన్న ఒక వస్తువుపై 100 N అసమతుల్య బలం పనిచేయడం వల్ల అది 10 s లలో 5 m/s గమనవేగాన్ని పొందినచో, ఆ వస్తువు యొక్క ద్రవ్యరాశి ఎంత?

A. 200 kg ✓

B. 5 kg

C. 2 kg

D. 50 kg

**Q14** General Science

ఫాస్పరస్ మరియు పొటాషియంతో పాటు, ఎరువులు(ఫెర్టిలైజర్లు) ప్రధానంగా పంటలకు క్రింది వాటిలో దేనిని అందిస్తాయి?

A. నైట్రోజన్ ✓

B. జింక్ మాత్రమే

C. కాల్షియం మాత్రమే

D. మెగ్నీషియం మాత్రమే

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

**Q15** General Science

ద్రవ్యరాశి సంఖ్య గురించి కింది ప్రకటనలలో ఏది **తప్పు**?

A. ఇది మూలకాలన్నింటి పరమాణు సంఖ్య రెట్టింపుకి సమానంగా ఉంటుంది. ✓

B. ఇది పరమాణువులోని మొత్తం కేంద్రకాలను సూచిస్తుంది.

C. ఇది ఎల్లప్పుడూ ఒక పూర్ణ సంఖ్య.

D. ఇది ఒకే మూలకం యొక్క ఐసోటోప్‌లకు భిన్నంగా ఉండవచ్చు.

**Q16** General Science

మనం క్షితిజం(హారిజన్)కి సమీపంలో ఉన్న ఒక నక్షత్రాన్ని గమనించినప్పుడు, అది వాస్తవంగా ఉన్నదానికంటే ఆకాశంలో కొద్దిగా పైకి ఉన్నట్లు కనిపిస్తుంది. దీనికి కారణం ఏమిటి?

A. నక్షత్రం మరింత ప్రకాశవంతంగా మారుతుంది, దీనివల్ల అది మరింత ఎత్తులో ఉన్నట్లు కనిపిస్తుంది.

B. వక్రీభవన గుణకంలో క్రమంగా మార్పుల కారణంగా వాతావరణం నక్షత్ర కాంతి(స్టార్ లైట్)ని వంగేలా చేస్తుంది ✓

C. భూమి యొక్క భ్రమణం నక్షత్రాన్ని పైకి మారుస్తుంది

D. నక్షత్రం వేగంగా కదులుతుంది మరియు దాని స్థానాన్ని మారుస్తుంది

**Q17** General Science

అసమరీతి చలనాన్ని ఏ లక్షణం నిర్వచిస్తుంది?

A. సమాన కాల వ్యవధులలో అసమాన దూరాలను ప్రయాణించడం ✓

B. సున్నా త్వరణం

C. స్థిర వేగం

D. సమాన కాల వ్యవధులలో సమాన స్థానభ్రంశం

**Q18** General Science

ఉపరితలంపై థ్రస్ట్ యొక్క ప్రభావం అది పనిచేసే ప్రాంతం(ఏరియా)పై ఆధారపడి ఉంటుంది. పెద్ద ప్రాంతంతో పోలిస్తే చిన్నపాటి ప్రాంతంపై పనిచేసే బలం __________ ని ఉపయోగిస్తుంది

A. తక్కువ పీడనం

B. సున్నా పీడనం

C. అతితక్కువ థ్రస్ట్

D. ఎక్కువ పీడనం ✓

**Q19** General Science

ఆక్సిజన్ పరమాణు సంఖ్య 8. దీని అర్థం ఏమిటి?

A. ఆక్సిజన్ 8 ప్రోటాన్లు మరియు 8 ఎలక్ట్రాన్లను కలిగి ఉంటుంది ✓

B. ప్రతి అణువులో ఆక్సిజన్ 8 పరమాణువులను కలిగి ఉంటుంది

C. ఆక్సిజన్ దాని కక్ష్యలో 8 ప్రోటాన్లను కలిగి ఉంటుంది

D. ఆక్సిజన్ దాని కేంద్రకంలో 8 న్యూట్రాన్లను కలిగి ఉంటుంది

**Q20** General Science

సారూప్యతను పూర్తి చేయడానికి ఒక పదాన్ని ఎంచుకోండి

గ్జైలమ్ పారెన్‌కిమా(దారు మృదు కణజాలం): ఆహార నిల్వ :: గ్జైలమ్ ఫైబర్లు(దారు ఫైబర్లు) : __________

A. నిలువుగా నీటిని రవాణా చేయడం

B. సహాయక క్రియ(సపోర్టివ్ ఫంక్షన్) ✓

C. ఖనిజాల రవాణా

D. గొట్టపు నిర్మాణాలుగా ఉండటం

**Q21** General Science

క్రింది వాటిలో, సోడియం హైడ్రోజన్ కార్బోనేట్, $NaHCO_3$ యొక్క సరైన ఉపయోగం లేదా ధర్మం **కానిది** ఏది?

A. దీనిని బేకింగ్‌లో పులియబెట్టే ఏజెంట్‌గా ఉపయోగిస్తారు.

B. దీనిని యాంటాసిడ్‌లలో ఉపయోగిస్తారు.

C. దీనిని బలమైన ఆమ్లంగా ఉపయోగిస్తారు. ✓

D. దీనిని అగ్నిమాపక యంత్రాల్లో ఉపయోగిస్తారు.

**Q22** General Science

(+ 4 D) మరియు (- 6 D) సామర్థ్యం గల రెండు కటకాలను ఒకదానితో ఒకటి సంపర్కంలో ఉంచినప్పుడు, వాటి సంకలిత నాభ్యంతర దూరం cm లలో ఎంత ఉంటుంది?

A. + 0.1 cm

B. - 10 cm

C. + 0.5 cm

D. - 50 cm ✓

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

**Q23** General Science

ఒక వస్తువు మీద పనిచేసే అసమతుల్య(అన్‌బ్యాలెన్స్‌డ్) బలాలు ఎల్లప్పుడూ _________ కి కారణమవుతాయి.

A. చలనంలో మార్పు ✓

B. ద్రవ్యరాశిలో పెరుగుదల

C. చలనంలో మార్పు ఉండదు

D. నిశ్చల స్థితిలో ఉండాల్సిన వస్తువు

**Q24** General Science

ఒక వస్తువును పుటాకార కటకం ముందు అనంతం వద్ద ఉంచినప్పుడు ఏర్పడే ప్రతిబింబం _________ ఉంటుంది.

A. మిథ్య, నిటారైన మరియు నాభి వద్ద అధికంగా క్షీణించి ✓

B. నిజ, నిటారైన, మరియు ప్రధాన నాభి వద్ద

C. మిథ్య, నిటారైన మరియు సాగినదిగా

D. నిజ, తలక్రిందుల మరియు అనంతం వద్ద

**Q25** General Science

సోడియం కార్బోనేట్ ($Na_2CO_3$) యొక్క ఫార్ములా యూనిట్ ద్రవ్యరాశి ఎంత?
(పరమాణు ద్రవ్యరాశులు: Na = 23u, C = 12u, O = 16u)

A. 84 u

B. 62 u

C. 98 u

D. 106 u ✓

**Q26** General Science

పంట ఉత్పాదనలో కలుపు మొక్కల నిర్వహణ ఎందుకు ముఖ్యం?

A. కలుపు మొక్కలు పంటలపై ఎలాంటి ప్రభావం చూపవు

B. కలుపు మొక్కలు వనరుల కోసం పంటలతో పోటీపడతాయి ✓

C. కలుపు మొక్కలు పంట దిగుబడిని పెంచుతాయి

D. కలుపు మొక్కలు పంటలకు పోషకాలను అందిస్తాయి

**Q27** General Science

ఒక వస్తువును కుంభాకార కటకం యొక్క $F_1$ మరియు $2F_1$ ల మధ్య ఉంచినప్పుడు, ఏర్పడే ప్రతిబింబం _________. ($F_1$ అనేది ప్రధాన నాభి స్థానం.)

A. విస్తరించిన, మిథ్యా మరియు నిటారు

B. తగ్గిన, నిజమైన, విలోమ

C. అదే పరిమాణం, నిజమైన, విలోమ

D. విస్తరించిన, నిజమైన, విలోమ ✓

**Q28** General Science

క్రింది కాంపొనెంట్‌లలో ఏది శోషరసం(లింఫ్)లో ఉండదు కానీ రక్తంలో ఉంటుంది?

A. ప్లాస్మా

B. తెల్ల రక్త కణాలు (WBCలు)

C. ప్లేట్‌లెట్లు ✓

D. నీరు

**Q29** General Science

ధ్వని యొక్క బహుళ పరావర్తనాన్ని _________ కోసం ఉపయోగించవచ్చు.

A. తీవ్రత తగ్గించుటకు

B. సుదూర ప్రాంతాలలో శబ్దాలు స్పష్టంగా వినటానికి ✓

C. ధ్వని యొక్క పౌనఃపున్యాన్ని పెంచడానికి

D. ధ్వని యొక్క పిచ్(కీచుదనం) మార్చడానికి

**Q30** General Science

ఇచ్చిన ప్రకటనలను జాగ్రత్తగా చదివి సరైన జవాబును ఎంచుకోండి.

ప్రకటన I: ద్రవాన్ని దాని మరుగు స్థానం కంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఆవిరులుగా మార్చే దృగ్విషయాన్ని బాష్పీభవనం అంటారు
ప్రకటన II: ఉపరితల వైశాల్యం పెరగడంతో బాష్పీభవన రేటు పెరుగుతుంది

A. ప్రకటన I అసత్యం, కానీ ప్రకటన II సత్యం

B. I మరియు II అనే రెండు ప్రకటనలు అసత్యం

C. ప్రకటన I సత్యం, కానీ ప్రకటన II అసత్యం

D. I మరియు II అనే రెండు ప్రకటనలు సత్యం ✓

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

**Q31** General Science

విద్యుత్ బల్బుల ఫిలమెంట్ల తయారీ కోసం ప్రత్యేకంగా టంగ్‌స్టన్‌ను దాదాపు ప్రత్యేకంగా ఎందుకు ఉపయోగిస్తారు?

A. ఇది ఉష్ణాన్ని ప్రవహించనివ్వదు.

B. ఇది తక్కువ విద్యుత్ నిరోధకత కలిగి ఉంటుంది.

C. ఇది అధిక ఉష్ణోగ్రతల వద్ద సులభంగా ఆక్సీకరణం చెందుతుంది.

D. ఇది అత్యధిక ద్రవీభవన స్థానం కలిగి ఉంటుంది. ✓

**Q32** General Science

వాయుసహిత శ్వాసక్రియను నిర్వహించడం వల్ల ఏ కణాంగాన్ని 'కణశక్త్యాగారం(పవర్‌హౌస్ ఆఫ్ ది సెల్)' అని పిలుస్తారు?

A. రైబోసోమ్

B. కేంద్రకం

C. మైటోకాండ్రియా ✓

D. లైసోసోమ్

**Q33** General Science

జంతువులలో ఏ కండర కణజాలం నియంత్రిత(సంకల్పిత) కదలికలకు బాధ్యత వహిస్తుంది మరియు ఎముకలకు అనుసంధానించబడి ఉంటుంది?

A. కార్డియాక్ కండరాలు

B. టెండాన్(స్నాయుబంధం)

C. అన్‌స్ట్రైయిటెడ్(రేఖారహిత) (మృదు) కండరాలు

D. స్ట్రైయిటెడ్(రేఖా) (అస్థిపంజర) కండరాలు ✓

**Q34** General Science

ఇచ్చిన ప్రకటనలకు సంబంధించి సరైన ఐచ్చికాన్ని ఎంచుకోండి

ప్రకటన 1: $CH_3$–$CH_2$–CHO సమ్మేళనం ప్రొపనోన్(propanone)
ప్రకటన 2: ఆల్డిహైడ్‌లకు '–al' అనే ప్రత్యయం(సఫిక్స్)ని ఉపయోగించి పేరు పెట్టారు

A. ప్రకటన 1 అసత్యం కానీ ప్రకటన 2 సత్యం ✓

B. రెండు ప్రకటనలు సత్యం మరియు ప్రకటన 2 అనేది ప్రకటన 1 కి సరైన వివరణ

C. ప్రకటన 1 సత్యం కానీ ప్రకటన 2 అసత్యం

D. రెండు ప్రకటనలు సత్యం కానీ ప్రకటన 2 అనేది ప్రకటన 1 కి సరైన వివరణ కాదు

**Q35** General Science

మానవులు తమ శరీరంలో హానికరమైన రసాయనాల గాఢత(కాన్‌సన్‌ట్రేషన్)ను ఎందుకు ఎక్కువగా కలిగి ఉంటారో క్రింది వాటిలో ఏది ఉత్తమంగా వివరిస్తుంది?

A. వారు ఇతర జీవుల కంటే నేరుగా ఎక్కువ పురుగుమందులను వినియోగిస్తారు

B. వారు ఆహార గొలుసులలో అత్యున్నత పోషక స్థాయిలని ఆక్రమిస్తాయి ✓

C. వారు గాలి మరియు నీరు ద్వారా రసాయనాలకు గురవుతారు

D. వారు పెద్ద మొత్తంలో కలుషితమైన జంతు ఉత్పత్తులను తింటారు

**Q36** General Science

ఒక వస్తువును నిలువుగా పైకి విసిరినప్పుడు అది గరిష్ఠంగా 1000 cm ఎత్తుకు చేరుకుంటుంది. ఆ వస్తువు యొక్క తొలి వేగం ఎంత? ($g = 9.8\ m/s^2$ అని తీసుకోండి)

A. 6 m/s

B. 2 m/s

C. 10 m/s

D. 14 m/s ✓

**Q37** General Science

ఫలదీకరణం తర్వాత పుష్ప భాగాలలో సంభవించే మార్పులను ఈ క్రింది వాటిలో ఏది సరిగ్గా సూచిస్తుంది?

A. బీజాశయం(ఓవరి) పండుగా అభివృద్ధి చెందుతుంది, బీజకోశం(ఒవ్యూల్) విత్తనంగా మారుతుంది ✓

A. ఇది వ్యాధులను సహజంగా నివారిస్తుంది

B. ఇది ఒకే రకమైన మొక్కలను వేగంగా ఉత్పత్తి చేస్తుంది ✓

C. ప్రతి తరానికి దానికి విత్తనాలు అవసరం

D. ఇది జన్యు వైవిధ్యాన్ని పెంచుతుంది

**Q7** General Science

సారూప్యత(అనలాగీ)ని పూర్తి చేయడానికి ఒక పదాన్ని ఎంచుకోండి.

క్లోరెన్‌కిమా(హరిత కణజాలం) : కిరణజన్య సంయోగక్రియ ::
ఏరెంకిమా(వాయుగత కణజాలం) : ______________

A. యాంత్రిక బలం

B. నీటి శోషణ

C. బ్యూయన్సీ(ఉత్ప్లవనం) ✓

D. ఆహార నిల్వ

Blackbook Vocabulary — Now in the App! ▸ Download Now on Google Play

**Q8** General Science

క్రింది జతలలో ఏది ఐసోటోపులు?

A. $^{40}Ca$ మరియు $^{40}Ar$

B. $^{16}O$ మరియు $^{16}F$

C. $^{1}H$ మరియు $^{2}H$ ✓

D. $^{12}C$ మరియు $^{14}N$

**Q9** General Science

క్రింది వాటిలో, మానవ సంధాయక కణజాలంలోని స్నాయువు నుండి టెండాన్(స్నాయుబంధం)ని ఏది సరిగ్గా వేరు చేస్తుంది?

A. స్నాయువు మరియు టెండాన్(స్నాయుబంధం) రెండూ ఎముకలను ఎముకలతోనే కలుపుతాయి కానీ రంగులో భిన్నంగా ఉంటాయి.

B. టెండాన్(స్నాయుబంధం) స్థితిస్థాపకత కలిగి ఉంటుంది, కానీ స్నాయువు పూర్తిగా స్థితిస్థాపకత లేనిది.

C. స్నాయువు కండరాన్ని ఎముకతో కలుపుతుంది, మరియు టెండాన్(స్నాయుబంధం) ఎముకను ఎముకతో కలుపుతుంది.

D. స్నాయువు ఎముకను ఎముకతో కలుపుతుంది; టెండాన్(స్నాయుబంధం) కండరాన్ని ఎముకతో కలుపుతుంది. ✓

**Q10** General Science

25° C వద్ద స్వచ్ఛమైన నీటిలో $H^+$ అయాన్ల గాఢత ఎంత?

A. 1×10−7 M ✓

B. 1×10−1 M

C. 1×10−5 M

D. 1×10−4 M

**Q11** General Science

ఒక వస్తువు 12 kgల ద్రవ్యరాశిని కలిగి ఉండి, 8 m/s స్థిరమైన వేగంతో కదులుతుంది. దానికి ఎంత గతిశక్తి ఉంటుంది?

A. 512 J

B. 384 J ✓

C. 256 J

D. 768 J

**Q12** General Science

ఈ క్రింది ఏ సమ్మేళనాల జత ప్రతి అణువుకు ఒకే మొత్తంలో పరమాణువులను కలిగి ఉంటాయి?

A. CO2 మరియు H2O2

B. $C_2H_6O$ మరియు $PCl_3$

C. NH3 మరియు CH4

D. H2SO4 మరియు N2O5 ✓

**Q13** General Science

హ్రస్వదృష్టి ఉన్న ఒక వ్యక్తి యొక్క దూర బిందువు కంటికి ముందు 80 cm దూరంలో ఉంది. సాధారణ దృష్టికి దూర బిందువు అనంతం అని భావిస్తే, ఆ దృష్టి లోపాన్ని సవరించడానికి అవసరమైన కటక సామర్థ్యం(పవర్ (P)) ఎంత?

A. -0.80 D

B. +1.25 D

C. +0.80 D

D. -1.25 D ✓

**Q14** General Science

ఈ క్రింది వాటిలో ఏది నీటి అణువు ($H_2O$) యొక్క యూనిట్ ద్రవ్యరాశిని సరిగ్గా సూచిస్తుంది?

A. 20 u.

B. 18 u. ✓

C. 16 u.

D. 10 u.

**Q15** General Science

క్రింది వాటిలో, విశ్వగురుత్వాకర్షణ నియమం ద్వారా ఏది **వివరించబడలేదు**?

A. చెట్టు నుండి ఆపిల్స్ పడిపోవడం

B. భూమిపై వస్తువుల బరువు

C. కదిలే వస్తువుకు గాలి అందించే నిరోధకత(రెసిస్టెన్స్) ✓

D. అలలు ఏర్పడటం

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q16** General Science

21 N స్థిర బలం, ఒక వస్తువును దాని స్వంత దిశలో 3 m గుండా కదిలించినచో, చేయబడిన పని ________.

A. 24 J

B. 7 J

C. 63 J ✓

D. 18 J

**Q17** General Science

5 Ω మరియు 15 Ω అను రెండు నిరోధకాలు 10 V బ్యాటరీకి శ్రేణిలో అనుసంధానించారు. ఆ వలయం గుండా ఎంత విద్యుత్ ప్రవహిస్తుంది?

A. 0.5 A. ✓

B. 2 A.

C. 200 A.

D. 0.4 A.

**Q18** General Science

బోర్–బరీ(Bohr–Bury) నియమాల ప్రకారం కాలం I లోని మూలకాలను కాలం II లోని వాటి సరైన ఎలక్ట్రాన్ పంపిణీతో సరిపోల్చండి.

| మూలకం | ఎలక్ట్రాన్ పంపిణీ |
|---|---|
| A. సోడియం (Na) | 1) 2, 8, 2 |
| B. మెగ్నీషియం (Mg) | 2) 2, 8, 1 |
| C. అల్యూమినియం (Al) | 3) 2, 8, 3 |
| D. కాల్షియం (Ca) | 4) 2, 8, 8, 2 |

A. A–1, B–3, C–2, D–4

B. A–2, B–3, C–4, D–1

C. A–2, B–3, C–1, D–4

D. A–2, B–1, C–3, D–4 ✓

**Q19** General Science

మొక్కల మరియు జంతువుల కణాలు రెండింటినీ స్వచ్ఛమైన నీటిలో ఉంచినప్పుడు జంతువుల కణాలు మాత్రమే పగిలిపోవడానికి కారణం ఏమిటి?

A. మొక్కల కణాలు చురుకుగా నీటిని పంపింగ్ చేయగలవు

B. మొక్కల కణాలు దృఢమైన కణ కుడ్యం(రిజిడ్ సెల్ వాల్)ను కలిగి ఉంటాయి ✓

C. ఓస్మోసిస్(ద్రవాభిసరణం) అనేది జంతువుల కణాలలో మాత్రమే సంభవిస్తుంది

D. జంతు కణాలు మందమైన పొరను కలిగి ఉంటాయి

**Q20** General Science

ఒక శాస్త్రవేత్త సముద్రానికి సమీపంలో ఉన్న ఒక ఇనుప రెయిలింగ్ అనునది డ్రై సిటీలో ఉన్న అదే రకమైన రెయిలింగ్ కంటే వేగంగా క్షీణించిందని(తుప్పు పట్టిందని) గమనించారు. దీనికి ప్రధాన కారణం ఏమిటి?

A. సముద్ర గాలిలో ఉప్పు మరియు తేమ ఉంటాయి, ఇది తుప్పు పట్టడం(రస్టింగ్)ని వేగవంతం చేస్తుంది ✓

B. సముద్రానికి సమీపంలో ఉన్న ఇనుము ఎక్కువ సూర్యరశ్మికి గురవుతుంది

C. నగర గాలిలో తక్కువ ఆక్సిజన్ ఉంటుంది, ఇది తుప్పు పట్టకుండా నిరోధిస్తుంది

D. సముద్రపు గాలి మరింత తేమగా ఉండి, తుప్పు ప్రక్రియను పలుచన చేస్తుంది

**Q21** General Science

ఈ క్రింది వాటిలో ఏది ద్విపరమాణుక మూలకాన్ని సరిగ్గా సూచిస్తుంది?

A. H

B. He

C. H2 ✓

D. CO

**Q22** General Science

మానవులలో ఫలదీకరణం తరువాత, పిండం యొక్క పెరుగుదల మరియు అభివృద్ధి(వికాసం) ప్రధానంగా ఎక్కడ జరుగుతుంది?

A. ఫెలోపియన్ ట్యూబ్

B. అండాశయం

C. యోని

D. గర్భాశయం ✓

**Q23** General Science

క్రింది వాటిలో, ప్రతిక్షేపణ చర్యకు సంబంధించి ఏది సరైనది?

A. ఒక సమ్మేళనం సరళమైన పదార్థాలుగా విచ్ఛిన్నమయ్యే చర్య

B. ఒక సమ్మేళనానికి హైడ్రోజన్ జోడించబడే చర్య

C. ఒక అణువులోని పరమాణువులు లేదా సమూహాలు మరొక పరమాణువు లేదా సమూహంతో భర్తీ చేయబడిన చర్య ✓

D. రెండు సమ్మేళనాలు కలిసి ఒకటిగా మారే చర్య

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q24** General Science

సోడియం మరియు అల్యూమినియం వంటి క్రియాశీలత(రియాక్టివిటీ) శ్రేణిలో అత్యంత పైనున్న లోహాల నిష్కర్షణకై విద్యుద్విశ్లేషణ ఎందుకు ఉపయోగించబడుతుంది?

A. ఎందుకంటే ఈ లోహాలు అస్థిర ఆక్సైడ్లను ఏర్పరుస్తాయి

B. ఎందుకంటే ఈ లోహాలు స్థానిక స్థితిలో ఉన్నాయి

C. ఎందుకంటే ఈ లోహాలను కార్బన్ లేదా హైడ్రోజన్ ద్వారా క్షయకరణం చెందించలేము ✓

D. ఎందుకంటే ఈ లోహాలు తక్కువ ద్రవీభవన బిందువులను కలిగి ఉంటాయి

**Q25** General Science

క్యాన్సర్ చికిత్సలో క్రింది ఐసోటోపులలో ఏది ఉపయోగించబడుతుంది?

A. యురేనియం ఐసోటోప్

B. కార్బన్ ఐసోటోప్

C. అయోడిన్ ఐసోటోప్

D. కోబాల్ట్ ఐసోటోప్ ✓

**Q26** General Science

ఒక రైతు 11 m భుజం కలిగిన ఒక చతురస్రాకార పొలం చుట్టూ నడుస్తూ, ఒక రౌండును 20 సెకన్లలో పూర్తి చేస్తాడు. అయితే 3 నిమిషాల 20 సెకన్ల పాటు నడిచిన తర్వాత, అతని ప్రారంభ స్థానం నుండి స్థానభ్రంశం యొక్క పరిమాణం ఎంత?

A. 11 m

B. 0 m ✓

C. 15.56 m

D. 22 m

**Q27** General Science

ఒక తీగకు 10 Ω నిరోధకత(రెసిస్టెన్స్) ఉంటుంది. అది దాని అసలు పొడవుకి (ఘనపరిమాణం స్థిరంగా ఉంటుంది) మూడు రెట్లు లాగినట్లయితే, దాని కొత్త నిరోధకత(రెసిస్టెన్స్) ___________ అవుతుంది.

A. 10 Ω

B. 3.33 Ω

C. 90 Ω ✓

D. 30 Ω

**Q28** General Science

ఏ లక్షణం పారెన్‌కిమా(మృదు కణజాలం)ను ఉత్తమంగా వివరిస్తుంది?

A. చిన్న కణజాలాలలో విభజన చెందగల సన్నని కుడ్యాలు కలిగిన సజీవ కణాలు. ✓

B. వంగడాన్ని తట్టుకోగల దృఢమైన కణాలు

C. రక్షణ విధితో కణాలు ఒకే పొరలో అమర్చబడి ఉంటాయి

D. మందపాటి ద్వితీయ గోడలతో పరిపక్వత సమయంలో చనిపోయినవి.

**Q29** General Science

పుటాకార దర్పణం యొక్క ప్రధాన నాభి అనేది:

A. ప్రధాన అక్షానికి సమాంతరంగా కిరణాలు ప్రతిబింబం తర్వాత కలిసే బిందువు ✓

B. దర్పణం యొక్క వక్రత కేంద్రం

C. అన్ని కిరణాలు కలిసే దర్పణం మీద ఒక బిందువు

D. దర్పణ ధ్రువం

**Q30** General Science

పంట ఉత్పాదనకి క్రమం తప్పకుండా మరియు నియంత్రిత నీటిపారుదల ఎందుకు ముఖ్యం?

A. ఇది మొక్కలను కృత్రిమ నీటిపై ఆధారపడేలా చేస్తుంది

B. ఇది మట్టి లవణీయతను పెంచుతుంది మరియు వేర్ల పెరుగుదలను నిరోధిస్తుంది

C. ఇది క్లిష్టమైన వృద్ధి దశలలో సరైన నీటి సరఫరాను నిర్ధారిస్తుంది ✓

D. ఇది నీటి ద్వారా పోషకాలను సరఫరా చేయడం ద్వారా ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తుంది

**Q31** General Science

స్థిర వేగంతో వృత్తాకార మార్గంలో పరిగెడుతున్న ఒక అథ్లెట్ యొక్క చలనం త్వరణ చలనానికి ఒక ఉదాహరణ, ఎందుకంటే ___________.

A. అథ్లెట్ యొక్క ద్రవ్యరాశి స్థిరంగా ఉంటుంది

B. అథ్లెట్ వేగం పెరుగుతుంది

C. చలన దిశ నిరంతరం మారుతూ ఉంటుంది ✓

D. స్థిరమైన బాహ్య బలం వర్తించబడుతుంది

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q32** General Science

ఒక యానకంలోని కాంతి వేగం $2.25 \times 10^8$ m/s అయితే, దాని వక్రీభవన గుణకం ________.

A. 0.75

B. 1.33 ✓

C. 1.75

D. 1.50

**Q33** General Science

లోహం 'A' లోహం 'B' ని స్థానభ్రంశం చేసినపుడు, దాని ద్రావణంలో, లోహం 'A' లోహం 'B' తో చర్యకి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది సత్యం?

A. 'A' మరియు 'B' రెండూ ఒకే విధమైన క్రియాశీలత(రియాక్టివిటీ)ని కలిగి ఉంటాయి

B. చర్య అస్సలు జరగదు

C. 'B' కంటే 'A' ఎక్కువ క్రియాశీలం(రియాక్టివ్)గా ఉంటుంది. ✓

D. 'A' కంటే 'B' ఎక్కువ క్రియాశీలం(రియాక్టివ్)గా ఉంటుంది.

**Q34** General Science

క్రింది వాటిలో, ధాన్యం నిల్వ నష్టాలకు కారణమయ్యే కారకం **కానిది** ఏది?

A. తగినంత తేమ మరియు ఉష్ణోగ్రత లేకపోవడం

B. ఎలుకలు

C. అధిక నాణ్యత ప్యాకేజింగ్ ✓

D. శిలీంధ్రాలు మరియు బ్యాక్టీరియా

**Q35** General Science

పాదరసం మరియు రాగి వంటి చర్యాశీలత(యాక్టివిటీ) శ్రేణిలో తక్కువ స్థానంలో ఉండే లోహాలను వాటి ధాతువుల నుండి నిష్కర్షించడానికి కింది పద్ధతులలో ఏది సాధారణంగా ఉపయోగించబడుతుంది?

A. అల్యూమినియం పొడితో క్షయకరణం

B. కరిగిన ధాతువు యొక్క విద్యుద్విశ్లేషణ

C. కార్బన్ మోనాక్సైడ్ వాయువు ద్వారా స్థానభ్రంశం

D. భర్జనం ✓

**Q36** General Science

15 kgల ద్రవ్యరాశి కలిగిన వస్తువుని భూమికి 8 m ఎత్తులో ఉంచినచో, ఆ వస్తువు ఎంత స్థితి శక్తిని కలిగి ఉంటుంది? ($g = 9.8$ m/s$^2$ ఉపయోగించండి)

A. 1500 J

B. 784 J

C. 1176 J ✓

D. 980 J

**Q37** General Science

మీథేన్ క్లోరిన్‌తో ప్రతిక్షేపణ చర్యకు గురికావడానికి ఏ పరిస్థితి అవసరం?

A. ఎలక్ట్రిక్ కరెంట్

B. ఆమ్ల యానకం

C. ఉష్ణం

D. సూర్యకాంతి ✓

**Q38** General Science

పుష్పించే మొక్కలలో ఫలదీకరణ ప్రక్రియలో పరాగ నాళం ఏర్పడటం యొక్క క్రియాత్మక(ఫంక్షనల్) ప్రయోజనాన్ని క్రింది ప్రకటనలలో ఏది ఉత్తమంగా వివరిస్తుంది?

A. సంయోగం జరగడం కోసం అండాశయం అండాలను (స్త్రీ బీజకణాలను) పరాగరేణువు వైపు విడుదల చేసేలా ఇది తోడ్పడుతుంది.

B. ఇది అండం విత్తనంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన పోషకాలను విడుదల చేయడంలో పరాగరేణువుకు సహాయపడుతుంది.

C. ఇది పురుష బీజకణాన్ని నేరుగా అండాశయానికి చేరవేసేలా చేస్తుంది, దీనివల్ల పరాగరేణువుల వృథా అరికట్టబడుతుంది ✓

D. ఇది స్వీయ-పరాగసంపర్కం సమర్థవంతంగా జరగడానికి పుప్పొడి ధాన్యాన్ని కీలాగ్రానికి గట్టిగా జోడించడానికి అనుమతిస్తుంది

**Q39** General Science

ఒక ఆహార గొలుసులో ఉత్పత్తిదారుల స్థాయి వద్ద 5000 J శక్తి అందుబాటులో ఉంటే, తృతీయ వినియోగదారునికి ఎంత శక్తి అందుబాటులో ఉంటుంది?

A. 50 J.

B. 500 J.

C. 0.5 J.

D. 5 J. ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q40** General Science

క్రింది వాటిలో, ఏకరీతి(సమ) వృత్తాకార చలనానికి ఉత్తమ ఉదాహరణ ఏది?

- **A.** మలుపు తిరుగుతున్న ట్రాక్‌పై వేగం తగ్గిస్తున్న రేసింగ్ కారు
- **B.** ఒక లూప్ మీద ఒక రోలర్ కోస్టర్
- **C.** భూమి చుట్టూ వృత్తాకార కక్ష్యలో తిరుగుతున్న చంద్రుడు. ✓
- **D.** మారుతున్న వేగంతో నిలువు వృత్తంలో తిప్పబడుతున్న యో-యో(yo-yo)

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

generated by rank.qmaths.in

## General Science

40 Questions • Answer Key

**Q1** General Science

ఇచ్చిన ప్రకటనలను జాగ్రత్తగా చదివి సరైన ఎంపికను ఎంచుకోండి.

ప్రకటన-I: చాలా కార్బన్ సమ్మేళనాలు పేలవమైన విద్యుత్ వాహకాలు.
ప్రకటన-II: అయానిక్ సమ్మేళనాలతో పోలిస్తే కార్బన్ సమ్మేళనాలు తక్కువ ద్రవీభవన మరియు భాష్పీభవన స్థానములని కలిగి ఉంటాయి.

A. ప్రకటన-I సత్యం కానీ ప్రకటన-II అసత్యం
B. ఈ రెండు ప్రకటనలు సత్యం. ✓
C. ఈ రెండు ప్రకటనలు అసత్యం
D. ప్రకటన-I అసత్యం కానీ ప్రకటన-II సత్యం

**Q2** General Science

దారువు మరియు పోషక కణజాలంను "సంక్లిష్ట శాశ్వత కణజాలాలు" అని ఎందుకు పిలుస్తారు?

A. అవి రవాణా కోసం కలిసి పనిచేసే వివిధ రకాల కణాలను కలిగి ఉంటాయి ✓
B. అవి ఒకే విధమైన పనిని నిర్వహించడానికి ఒకే రకమైన కణాన్ని కలిగి ఉంటాయి
C. వాటి కణాలు విడిపోయి కొత్త కణజాలాలను ఏర్పరుస్తాయి
D. అవి తాత్కాలికంగా పనిచేస్తాయి మరియు పెరుగుదల తర్వాత అదృశ్యమవుతాయి

**Q3** General Science

ఒక వాహకం యొక్క రెండు చివరల అంతటా 1 V పొటెన్షియల్ భేదం ఉండి, దాని గుండా 1 A కరెంట్ ప్రవహిస్తే, ఆ వాహకం యొక్క నిరోధకత(రెసిస్టెన్స్) ఎంత?

A. 0.5 Ω
B. 10 Ω
C. 2 Ω ✓
D. 1 Ω

**Q4** General Science

ఒక మూలకం యొక్క అణువులకు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది సరైనది?

A. ఒక మూలకం యొక్క అణువు ఒకే రకమైన కలిపి బంధించబడిన పరమాణువును కలిగి ఉంటుంది ✓
B. అన్ని మూలకాలు వాటి సహజ స్థితిలో ఏకపరమాణుక అణువులుగా ఉంటాయి
C. మూలకాలు అణువులను ఏర్పరచవు, సమ్మేళనాలు మాత్రమే ఏర్పరుస్తాయి
D. ఒక మూలకం యొక్క అణువులు ఎల్లప్పుడూ రెండు లేదా అంతకంటే ఎక్కువ వేర్వేరు రకాల పరమాణువులను కలిగి ఉంటాయి

**Q5** General Science

ఇథనాల్(Ethanol) మరియు ఇథనాయిక్ ఆమ్లం(ethanoic acid) గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లం సమక్షంలో చర్యని జరిపి సువాసన (తీపి) గల సమ్మేళనాన్ని ఏర్పరుస్తాయి. ఈ క్రింది వాటిలో ఏది చర్య రకాన్ని మరియు గాఢ $H_2SO_4$ పాత్రను సరిగ్గా గుర్తిస్తుంది?

A. ఇది ఆక్సీకరణ చర్య; H2SO4 ఆక్సీకరణ కారకంగా పనిచేస్తుంది
B. ఇది ఎస్టెరిఫికేషన్ చర్య; H2SO4 ఉత్ప్రేరకంగా మరియు నిర్జలీకరణ ఏజెంట్‌గా పనిచేస్తుంది ✓
C. ఇది ప్రతిక్షేపక చర్య; H2SO4 నీటి అణువులను తొలగించడానికి నిర్జలీకరణ ఏజెంట్‌గా పనిచేస్తుంది
D. ఇది తటస్థీకరణ చర్య; $H_2SO_4$ క్షారాన్ని తటస్థీకరించడానికి ఆమ్లంగా పనిచేస్తుంది

**Q6** General Science

నిశ్చల స్థితి నుండి బయలుదేరిన ఒక రైలు 10 నిమిషాలలో 40 km/h వేగాన్ని చేరుకున్నచో, m/s లలో దాని తుది వేగం ఎంత?

A. 400 m/s.
B. 4 m/s.
C. 11.11 m/s. ✓
D. 6.67 m/s.

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q7** General Science

A అనేది Bని స్థానభ్రంశం చేస్తే, మరియు C అనేది Aని స్థానభ్రంశం చేస్తే, అప్పుడు క్రియాశీలతా(రియాక్టివిటీ) క్రమం ఇలా ఉంటుంది:

A. C > B > A. ✓

B. B > A > C

C. A > B > C.

D. C > A > B

**Q8** General Science

M షెల్(కర్పరం) గరిష్టంగా ____ ఎలక్ట్రాన్‌లను తీసుకోగలదు, కానీ Ca లో అది _____ ఎలక్ట్రాన్‌లను కలిగి ఉంటుంది. [Ca యొక్క పరమాణు సంఖ్య = 20]

A. 8, 10

B. 8, 8

C. 18, 8 ✓

D. 18, 10

**Q9** General Science

వాయుసహిత శ్వాసక్రియ కంటే వాయురహిత శ్వాసక్రియ తక్కువ శక్తిని ఎందుకు విడుదల చేస్తుందో ఈ క్రింది వాటిలో ఏది బాగా వివరిస్తుంది?

A. ఇది గ్లూకోజ్‌ని పాక్షికంగా విచ్ఛిన్నం చేస్తుంది ✓

B. ఇది తక్కువ గ్లూకోజ్‌ని ఉపయోగిస్తుంది

C. దీనికి ఎంజైములు అవసరం లేదు

D. ఇది వాయుసహిత శ్వాసక్రియ కంటే నెమ్మదిగా సంభవిస్తుంది

**Q10** General Science

420 N బరువు కలిగిన ఒక అమ్మాయి 6 m ఎత్తు వరకు తాడుపైకి ఎక్కుతుంది. ఆ ఎత్తుకు చేరడానికి ఆమె 20 సెకన్ల సమయం తీసుకుంటుంది. ఆమె పవర్ ఔట్‌పుట్ ఎంత?

A. 126 W ✓

B. 155 W

C. 105 W

D. 90 W

**Q11** General Science

ఫ్లెమింగ్ ఎడమ చేతి నియమం ప్రకారం, అయస్కాంత క్షేత్ర దిశను సూచించే వేలు ఏది ?

A. చిటికెన వేలు

B. మొదటి (చూపుడు) వేలు ✓

C. బొటనవేలు

D. మధ్య వేలు

**Q12** General Science

క్రింది వాటిలో ఏ చలనాలు(కదలికలు) అరేఖిత(అన్‌స్ట్రైయిటెడ్) మరియు అనియంత్రిత నునుపు కండర కణజాలం ద్వారా నియంత్రించబడతాయి?

A. అన్నవాహికలో ఆహారం యొక్క కదలిక ✓

B. గుండె యొక్క లయబద్ధ సంకోచం

C. చేయి ఊపడం

D. నడవడానికి కాళ్ళను కదిలించడం

**Q13** General Science

గాజు పట్టకం మీద తెల్లని కాంతి పుంజం పతనం చెందినపుడు క్రింది ప్రకటన(లు)లో ఏది సత్యం?

(i) తెల్లని కాంతి విక్షేపించబడుతుంది
(ii) కాంతి గాలి నుండి పట్టకంలోకి వెళ్ళినప్పుడు దాని వేగం స్థిరంగా ఉంటుంది
(iii) కాంతి గాలి నుండి పట్టకంలోకి వెళ్ళేటప్పుడు కాంతి వేగం తగ్గుతుంది

A. (II) మాత్రమే

B. (ii) మరియు (iii) రెండూ

C. (i) మాత్రమే

D. (i) మరియు (iii) రెండూ ✓

**Q14** General Science

ఆహార గొలుసులు సాధారణంగా నాలుగు పోషక స్థాయిలకు మించి విస్తరించవు, ఎందుకనగా:

A. వినియోగదారుల కంటే విచ్ఛిన్నకారుల సంఖ్య ఎక్కువ

B. మాంసాహారులు ఉత్పత్తిదారులను మాత్రమే తింటాయి

C. ప్రతి స్థాయిలో అధిక శక్తి నష్టం ✓

D. పరిమిత సంఖ్యలో ఉత్పత్తిదారులు

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q15** General Science

సోలెనాయిడ్ లోపల ఉత్పత్తి అయ్యే బలమైన అయస్కాంత క్షేత్రాన్ని, కాయిల్ లోపల ఉంచిన సాఫ్ట్ ఐరన్ ముక్కను అయస్కాంతీకరించడానికి ఉపయోగించవచ్చు. ఈ విధంగా ఏర్పడిన అయస్కాంతాన్ని _________ అంటారు.

- **A. విద్యుదయస్కాంతం ✓**
- B. శాశ్వత అయస్కాంతం
- C. సహజ అయస్కాంతం
- D. టోరాయిడ్

**Q16** General Science

చాలా ఎక్కువ ఎత్తులో ప్రయాణించే ప్రయాణీకులకు ఆకాశం నల్లగా(డార్క్) ఎందుకు కనిపిస్తుంది?

- A. వారు వాతావరణానికి పైన ఉంటారు.
- B. కాంతి మార్గం సూర్యుని వైపుకు తిరిగి పరిక్షేపణం చెందుతుంది.
- **C. అంత ఎత్తులో కాంతి పరిక్షేపణం అంత సుస్పష్టంగా ఉండదు. ✓**
- D. ఆ ఎత్తులో గాలి అణువులు నీలి కాంతి మొత్తాన్ని గ్రహిస్తాయి.

**Q17** General Science

భూమి ద్రవ్యరాశి అలాగే ఉండి, దాని వ్యాసార్థం రెట్టింపు అయితే, కొత్త g(గురుత్వ త్వరణం) విలువ అసలు విలువలో _________ ఉంటుంది.

- A. 4 రెట్లు
- **B. నాలుగింట ఒక వంతు ✓**
- C. సగం
- D. 2 రెట్లు

**Q18** General Science

క్రింది ప్రకటనలలో, ద్రవ్యరాశి మరియు బరువు మధ్య వ్యత్యాసాన్ని ఏది సరిగ్గా వివరిస్తుంది?

- **A. ద్రవ్యరాశి ప్రతిచోటా ఒకేలా ఉంటుంది, కానీ బరువు స్థానాన్ని బట్టి మారుతుంది ✓**
- B. బరువు మరియు ద్రవ్యరాశి రెండూ ప్రతిచోటా స్థిరంగా ఉంటాయి
- C. ద్రవ్యరాశి మరియు బరువు రెండూ స్థానాన్ని బట్టి మారుతాయి
- D. ద్రవ్యరాశి ఒక గ్రహం నుండి మరొక గ్రహానికి మారుతుంది, కానీ బరువు అలాగే ఉంటుంది

**Q19** General Science

క్రింది వాటిలో అయానిక సమ్మేళనాల ధర్మాలు ఏవి?

A. అధిక ద్రవీభవన స్థానం
B. ధృవేతర ద్రావణుల్లో కరగడం
C. ఘన స్థితిలో విద్యుత్తును ప్రవహింపజేస్తుంది(కండక్ట్ చేస్తుంది)
D. పెళుసైన స్వభావం కలది

- A. (A) మరియు (B) మాత్రమే
- B. (C) మరియు (B) మాత్రమే
- **C. (A) మరియు (D) మాత్రమే ✓**
- D. (C) మరియు (D) మాత్రమే

**Q20** General Science

రేష్మా 120 m పొడవైన కొలనులో ముందుకు వెనుకకు ఈత కొడుతూ, 1 నిమిషంలో మొత్తం 240 m దూరం ప్రయాణిస్తుంది. ఆమె సగటు గమనవేగం ఎంత?

- A. 4 m/s
- B. 2 m/s
- **C. 0 m/s ✓**
- D. 5 m/s

**Q21** General Science

ఒక తవ్విన బావి(డగ్ వెల్)లో, నీరు దీని నుండి సేకరించబడుతుంది:

- A. లోతైన పొరలు(డీప్ స్ట్రాటా)
- B. అభేద్యమైన పొరలు(ఇంపెర్వియస్ స్ట్రాటా)
- **C. నీటిని కలిగి ఉండే పొరలు(వాటర్ బెరింగ్ స్ట్రాటా) ✓**
- D. పొరుగు పొరలు(నైబరింగ్ స్ట్రాటా)

**Q22** General Science

ఈ క్రింది జతలలో ఏది ఒకే(సేమ్) మూలకాన్ని సూచిస్తుంది?

- A. ఒకే పరమాణు సంఖ్య, వేర్వేరు ద్రవ్యరాశి సంఖ్యలు
- **B. ఒకే ద్రవ్యరాశి సంఖ్య, వేర్వేరు పరమాణు సంఖ్యలు ✓**
- C. ఒకే సంఖ్యలో న్యూట్రాన్లు, వేర్వేరు పరమాణు సంఖ్యలు
- D. వేర్వేరు ప్రోటాన్ల సంఖ్య, ఒకే సంఖ్యలో న్యూట్రాన్లు

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q23** General Science

బంగారు రేకు గుండా నేరుగా దూసుకువెళ్లిన ఆల్ఫా కణాలు ఈ క్రింది విషయాన్ని చూపించాయి:

A. కేంద్రకం రుణావేశం కలిగి ఉంటుంది.

B. పరమాణువు ధనావేశాన్ని కలిగి ఉంటుంది

C. కేంద్రకం చాలా పెద్దదిగా ఉంటుంది

D. పరమాణువులో ఎక్కువ భాగం ఖాళీ ప్రదేశమే ఉంటుంది ✓

**Q24** General Science

మొక్కల కణంలోని ఏ భాగం అది చెక్కుచెదరకుండా ఉండటానికి సహాయపడుతుంది మరియు హైపోటోనిక్ వాతావరణంలో బర్స్టింగ్(bursting)ని నిరోధిస్తుంది?

A. కణ త్వచం

B. రక్తిక

C. సెల్యులోజ్‌తో తయారు చేయబడిన కణ కుడ్యం ✓

D. సైటోప్లాజం

**Q25** General Science

ఒక ధ్వని తరంగం యొక్క పౌనఃపున్యం 2 kHz మరియు తరంగదైర్ఘ్యం 45 cm అయితే, 1.8 km దూరాన్ని ప్రయాణించడానికి దానికి ఎంత సమయం పడుతుంది?

A. 1 సెకను

B. 0.5 సెకన్లు

C. 2 సెకన్లు ✓

D. 4 సెకన్లు

**Q26** General Science

పంటల మెరుగుదల కార్యక్రమాలలో సంకరీకరణ(హైబ్రిడైజేషన్) యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?

A. క్లోనింగ్ ద్వారా జన్యుపరంగా ఒకేలా ఉండే మొక్కలను ఉత్పత్తి చేయడం

B. జన్యుపరంగా భిన్నమైన మొక్కలను సంకరణం చేయడం ద్వారా కావాల్సిన లక్షణాలను కలపడం ✓

C. పంట మొక్కలలో సహజ ఉత్పరివర్తన రేటును పెంచడం

D. ఎరువులు లేదా నీటిపారుదల లేకుండా పంటలను పండించడం

**Q27** General Science

విశ్వ గురుత్వ స్థిరాంకం యొక్క SI ప్రమాణం ___________.

A. Nm-2kg-1

B. Nm-2kg2

C. Nm2kg-2 ✓

D. Nm2kg-1

**Q28** General Science

అమ్మోనియం సల్ఫేట్ $(NH_4)_2SO_4$ యొక్క ఫార్ములా యూనిట్ ద్రవ్యరాశి ఎంత?

A. 98 u

B. 146 u

C. 114 u

D. 132 u ✓

**Q29** General Science

న్యూరాన్‌లో ఆక్సాన్(తంత్రికాక్షము) యొక్క ప్రాథమిక విధి ఏమిటి?

A. విద్యుత్ ప్రచోదనలను ఇతర న్యూరాన్‌లకు లేదా లక్షిత అవయవాలకు ప్రసారం చేస్తాయి. ✓

B. న్యూరాన్కు నిర్మాణాత్మక మద్దతును అందించడం

C. కణ శరీరానికి పోషకాలను సరఫరా చేయడం

D. తరువాత ఉపయోగం కోసం న్యూరోట్రాన్స్మిటర్లను నిల్వ చేయడం

**Q30** General Science

ఒక ఆమ్లం లోహపు హైడ్రోజన్ కార్బోనేట్‌తో చర్య జరిపినప్పుడు ఏది ఉత్పత్తి అవుతుంది?

A. లవణం, ఆక్సిజన్ మరియు నీరు

B. లవణం, అమ్మోనియా మరియు నీరు

C. లవణం, హైడ్రోజన్ వాయువు మరియు నీరు

D. లవణం, కార్బన్ డయాక్సైడ్ మరియు నీరు ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q31** General Science

పాఠశాల క్యాంటీన్లో, ప్రతిరోజూ అనేక ప్లాస్టిక్ కప్పులు మరియు ప్లేట్లు విసిరివేయబడుతున్నాయని విద్యార్థులు గమనిస్తారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, వారు స్టీల్ ప్లేట్లు మరియు పునర్వినియోగ నీటి సీసాలకు మారాలని సూచిస్తారు. ఈ చర్య ప్రధానంగా ________ ను ప్రోత్సహిస్తుంది.

A. వేగంగా వ్యర్థాల సేకరణ
B. వ్యర్థాల తగ్గింపు మరియు పునర్వినియోగం ✓
C. మరింత ప్లాస్టిక్ రీసైక్లింగ్
D. మెరుగైన ప్యాకేజింగ్ డిజైన్

**Q32** General Science

పుష్పం యొక్క స్త్రీ ప్రత్యుత్పత్తి భాగాన్ని ఇలా పిలుస్తారు :

A. అండకోశం ✓
B. రక్షక పత్రాలు
C. ఆకర్షణ పత్రాలు
D. కేసరములు

**Q33** General Science

ఇచ్చిన ప్రకటనలను జాగ్రత్తగా చదవండి. ఏ ప్రకటన (లు) సరైనదో/ సరైనవో ఎంచుకోండి.

ప్రకటన-I: ఆమ్ల లేదా క్షార యానకాలలో వాసన మారుతున్న కొన్ని పదార్థాలు ఉన్నాయి. వీటిని ఘ్రాణ సూచికలు అంటారు
ప్రకటన-II: వెనిల్లా సారం మరియు ఉల్లిపాయలను ఘ్రాణ సూచికలుగా ఉపయోగించవచ్చు

A. ప్రకటన-I అసత్యం కానీ ప్రకటన-II సత్యం
B. ప్రకటన-I సత్యం కానీ ప్రకటన-II అసత్యం
C. I మరియు II అనే రెండు ప్రకటనలు సత్యం ✓
D. I మరియు II అనే రెండు ప్రకటనలు అసత్యాలు

**Q34** General Science

పరిపక్వ మొక్కల కణాలలో పెద్ద సెంట్రల్ వాక్యూల్(కేంద్ర రిక్తిక) యొక్క ప్రధాన పాత్ర:

A. కణ రసం(సెల్ శాప్)ని నిల్వ చేసి, టర్గర్ పీడనాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది ✓
B. కణ విభజన మరియు అనువంశికతని నియంత్రించడం
C. శక్తిని ఉత్పత్తి చేయడానికి కణ శ్వాసక్రియను నిర్వహించడం
D. ఎగుమతి కొరకు ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది

**Q35** General Science

రెండు బీకర్లలో వేర్వేరు సాంద్రతల చక్కెర ద్రావణం ఉంటుంది. ఒక అర్ధపారగమ్య త్వచం వాటిని వేరు చేస్తుంది. కొంత సమయం తర్వాత, ఒక బీకర్లో ద్రావణ స్థాయి పెరుగుతుండగా, మరొక బీకర్లో అది తగ్గుతుంది. ఈ ప్రయోగం ద్రావణాల యొక్క ఏ ధర్మాన్ని బాగా ప్రదర్శిస్తుంది మరియు ఎందుకు?

A. ద్రవాభిసరణం - ఎందుకంటే ద్రావణి అణువులు సజల ద్రావణం నుండి అర్ధపారగమ్య త్వచం ద్వారా గాఢ ద్రావణానికి కదులుతాయి ✓
B. బాష్పీభవనం - ఎందుకంటే నీటి అణువులు ద్రావణం యొక్క ఉపరితలం నుండి తప్పించుకుని స్థాయి వ్యత్యాసాన్ని కలిగిస్తాయి
C. వ్యాపనం - ఎందుకంటే చక్కెర అణువులు సమతుల్యతను చేరుకునే వరకు పొర అంతటా స్వేచ్ఛగా కదులుతాయి
D. అవక్షేపణం - ఎందుకంటే గురుత్వాకర్షణ కారణంగా చక్కెర స్ఫటికాలు దిగువన స్థిరపడతాయి

**Q36** General Science

క్రింది పరిశీలనల్లో ఏది తటస్థీకరణ చర్య జరిగిందని ఉత్తమంగా నిర్ధారిస్తుంది?

A. ద్రావణం నీలం నుండి ఎరుపుకు మారడం
B. ఘాటైన వాసన కలిగిన వాయువు వెలువడడం
C. ద్రావణం యొక్క ఉష్ణోగ్రత గణనీయంగా తగ్గడం
D. ద్రావణం యొక్క pH 7 కి దగ్గరగా ఉండడం ✓

**Q37** General Science

ఎపిథీలియల్(ఉపకళా) కణజాలం ప్రధానంగా క్రింది వాటిలో పనిచేస్తుంది:

A. కండరాల సంకోచం
B. స్రావం మరియు రక్షణ ✓
C. మద్దతు
D. సమన్వయం

**Q38** General Science

10 kgల ద్రవ్యరాశి కలిగిన వస్తువు 10 m/s గమనవేగంతో నిలువుగా పైకి విసిరివేయబడుతుంది. అది గరిష్ట ఎత్తుకు చేరుకున్నప్పుడు ఎంత స్థితి శక్తిని కలిగి ఉంటుంది? ($g = 10\ m/s^2$)

A. 25 J
B. 250 J
C. 500 J ✓
D. 2.5 J

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q39** General Science

లైంగిక సంపర్కం సమయంలో కండోమ్‌ల వాడకం ఎందుకు సిఫార్సు చేయబడుతుంది?

A. పురుషులు మరియు స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడానికి కండోమ్‌లను ఉపయోగిస్తారు

B. కండోమ్‌లు కొంతవరకు లైంగికంగా సంక్రమించే వ్యాధుల వ్యాప్తిని నివారించడంలో సహాయపడతాయి ✓

C. జనాభా సమతుల్యతను కాపాడుకోవడానికి చట్టం ప్రకారం కండోమ్‌లు అవసరం

D. కండోమ్‌లు గర్భం మరియు ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పూర్తిగా తొలగిస్తాయి

**Q40** General Science

2.0 cm ఎత్తు గల ఒక వస్తువును 15 cm నాభ్యంతరం గల కుంభాకార కటకము నుండి 20 cm దూరంలో ఉంచినచో, ఆ కటకం ఉత్పత్తి చేసే ఆవర్ధనం ఎంత?

A. - 1

B. + 3

C. - 3 ✓

D. + 1

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

generated by rank.qmaths.in

## General Science

40 Questions • Answer Key

**Q1** General Science

సారూప్యతను పూర్తి చేయడానికి ఒక పదాన్ని ఎంచుకోండి.

కేంద్రకపూర్వ కణం: చిన్నది మరియు సరళమైనది :: నిజకేంద్రక కణం: ______

A. పెద్దది మరియు సంక్లిష్టమైనది ✓

B. చిన్నది మరియు సరళమైనది

C. క్రమరహితంగా మరియు సరళంగా

D. ఒకే పరిమాణం మరియు సంక్లిష్టత

**Q2** General Science

రెండు వస్తువులు A మరియు B ఏకరీతి చలనం ప్రయాణిస్తున్నప్పుడు, వస్తువు A యొక్క దూరం-కాలం గ్రాఫ్ వాలు అనేది వస్తువు B యొక్క దూరం-కాలం గ్రాఫ్ వాలు కంటే ఎక్కువగా ఉన్నచో, ఈ క్రింది ప్రకటనలలో ఏది సరైనది?

A. వస్తువు A యొక్క వేగం వస్తువు B యొక్క వేగం కంటే ఎక్కువగా ఉంటుంది ✓

B. వస్తువు A యొక్క వేగం వస్తువు B యొక్క వేగం కంటే తక్కువగా ఉంటుంది

C. వస్తువు A యొక్క త్వరణం వస్తువు B యొక్క త్వరణం కంటే ఎక్కువగా ఉంటుంది

D. వస్తువు A యొక్క వేగం వస్తువు B యొక్క వేగానికి సమానం

**Q3** General Science

ఐసోబార్లు ఏ ధర్మాన్ని పంచుకుంటాయి?

A. ఒకే రసాయన ధర్మాలు

B. ఒకే పరమాణు సంఖ్య

C. ఒకే సంఖ్యలో ప్రోటాన్లు

D. ఒకే ద్రవ్యరాశి సంఖ్య ✓

**Q4** General Science

కాపర్ యొక్క విద్యుద్విశ్లేష్య శోధనం(ఎలక్ట్రోలిటిక్ రిఫైనింగ్)లో, క్రింది వాటిలో ఏది **యానోడ్**గా పనిచేస్తుంది?

A. అశుద్ధమైన కాపర్ బ్లాక్ ✓

B. కార్బన్ ఎలక్ట్రోడ్

C. కాపర్ సల్ఫేట్ ద్రావణం

D. శుద్ధమైన కాపర్ ప్లేట్

**Q5** General Science

వజ్రం మరియు గ్రాఫైట్ మధ్య విద్యుత్ వాహకత్వంలో వ్యత్యాసం ఏర్పడటానికి కారణం:

A. గ్రాఫైట్ డీలోకలైజ్డ్ ఎలక్ట్రాన్‌లను కలిగి ఉంటుంది; వజ్రం వాటిని కలిగి ఉండదు ✓

B. వజ్రానికి లోహ బంధం ఉంటుంది, గ్రాఫైట్ నందు ఉండదు

C. రెండింటికీ ఉచిత ఎలక్ట్రాన్లు ఉంటాయి, కానీ వేర్వేరు సంఖ్యలో ఉంటాయి

D. వజ్రం గట్టిగా బంధించబడిన అయాన్లను కలిగి ఉంటుంది

**Q6** General Science

చర్య మరియు ప్రతిచర్య బలాలు పరిమాణంలో సమానంగా ఉన్నప్పటికీ, అవి సమాన త్వరణాలను కలిగించకపోవచ్చు. ఎందుకు?

A. ఎందుకంటే బలాలు ఒకే వస్తువు మీద పనిచేస్తాయి

B. ఎందుకంటే ప్రతిచర్య బలాలు ఎల్లప్పుడూ ప్రభావంలో బలహీనంగా ఉంటాయి

C. ఎందుకంటే అధిక బలాలు మాత్రమే త్వరణానికి కారణమవుతాయి

D. ఎందుకంటే ప్రతి బలం వేరే వస్తువు మీద పనిచేస్తుంది, మరియు వస్తువులు వేర్వేరు ద్రవ్యరాశిని కలిగి ఉండవచ్చు ✓

**Q7** General Science

ఏకరీతి చలనం కోసం దూరం-కాలం గ్రాఫ్ తప్పనిసరిగా______ గుండా వెళ్ళాలి

A. (1,1) మాత్రమే

B. (0,1)

C. ఏదైనా బిందువు

D. మూలబిందువు ✓

**Q8** General Science

The rough endoplasmic reticulum is associated with:

A. Enzyme breakdown

B. DNA replication

C. Protein synthesis ✓

D. Lipid synthesis

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q9** General Science

ఒక కారు యొక్క ద్రవ్యరాశి 120 kg. దాని వేగాన్ని 72 km/h నుండి 108 km/h కి పెంచడానికి ఎంత పని జరగాలి?

- A. $3.0 \times 10^4$ J ✓
- B. $2.0 \times 10^4$ J
- C. $4.0 \times 10^4$ J
- D. $1.0 \times 10^4$ J

**Q10** General Science

ప్రణాళికాబద్ధమైన పంట అనుక్రమం(సక్సెషన్) ద్వారా మృత్తికా సారం(ఫెర్టిలిటీ)ని ఏ పంట నమూనా నిర్వహిస్తుంది?

- A. రిలే క్రాపింగ్
- B. పంట మార్పిడి ✓
- C. మోనోక్రాపింగ్
- D. మిశ్రమ పంట

**Q11** General Science

ఈ క్రింది వాటిలో పురుషుడు మరియు స్త్రీ గేమేట్(బీజకణం) విషయంలో సరైనదిఏది?

- A. పురుష బీజకణం చిన్నది మరియు చలనం లేనిది; మరియు స్త్రీ బీజకణం పెద్దది మరియు చలనం కలది.
- B. పురుష బీజకణం పెద్దది మరియు చలనం లేనిది; మరియు స్త్రీ బీజకణం చిన్నది మరియు చలనం కలది
- C. పురుష బీజకణం పెద్దది మరియు చలనం కలది; మరియు స్త్రీ బీజకణం చిన్నది మరియు చలనం లేనిది
- D. పురుష బీజకణం చిన్నది మరియు చలనం కలది; మరియు స్త్రీ బీజకణం పెద్దది మరియు చలనం లేనిది ✓

**Q12** General Science

ఒకే ఆహార గొలుసులు(ఫుడ్ చె'యిన్స్)తో పోలిస్తే ఆహార జాలాలు(ఫుడ్ వెబ్స్) పర్యావరణ వ్యవస్థకు ఎక్కువ స్థిరత్వాన్ని ఎందుకు అందిస్తాయో ఏ ప్రకటన అత్యంత ఖచ్చితంగా వివరిస్తుంది?

- A. వాటిలో కేవలం ఉత్పత్తిదారులు మాత్రమే పాల్గొంటాయి
- B. అవి శక్తిని మాత్రమే రీసైకిల్ చేస్తాయి
- C. అవి బహుళ ఆహార సంబంధాలు(ఫీడింగ్ రిలేషన్షిప్స్)ను అనుమతిస్తాయి, సమతుల్యతను నిర్ధారిస్తాయి ✓
- D. వాటిలో జీవులు తక్కువగా ఉంటాయి.

**Q13** General Science

మొక్కల వేర్ల యొక్క ప్రాథమిక విధికి సహాయపడటానికి, వాటి బాహ్యచర్మ(ఎపిడెర్మల్) కణాలలో సాధారణంగా ఏ ప్రత్యేకత కనిపిస్తుంది?

- A. పెద్ద గాలి కుహరాలు (ఎరెంఖైమా)
- B. క్యూటిన్ యొక్క మందపాటి, మైనపు పూత
- C. పొడవైన, వెంట్రుకల వంటి పొడిగింపులు ✓
- D. క్రమరహితంగా గట్టిపడే మూలలు

**Q14** General Science

వేగం-కాలం గ్రాఫ్ వక్రంగా (అరేఖీయంగా) ఉంటే, ఆ వస్తువు ________ తో కదులుతోంది.

- A. ఏకరీతి రహిత త్వరణం ✓
- B. ఏకరీతి త్వరణం
- C. స్థిర వడి
- D. ద్రవ్యవేగం మార్పు యొక్క స్థిరమైన రేటు

**Q15** General Science

ద్రవాలలో **వాయువుల** ద్రావణీయత సాధారణంగా:

- A. ఉష్ణోగ్రత పెరగడంతో తగ్గుతుంది ✓
- B. మొదట ఉష్ణోగ్రతతో పెరుగుతుంది, తరువాత ఉష్ణోగ్రత పెరుగుదలతో తగ్గుతుంది
- C. ఉష్ణోగ్రత వల్ల ప్రభావితం కాదు
- D. ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ పెరుగుతుంది.

**Q16** General Science

ఒక రసాయన చర్యలో, 5.6 g సోడియం 8.0 g క్లోరిన్ తో చర్యని జరిపి సోడియం క్లోరైడ్ ని ఏర్పరుస్తుంది. ద్రవ్య(రాశి) నిత్యత్వ నియమం ప్రకారం ఏర్పడిన సోడియం క్లోరైడ్ ద్రవ్యరాశి ఎంత?

- A. 8.0 g
- B. 14.4 g
- C. 12.4 g
- D. 13.6 g ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q17** General Science

క్రింది వాటిలో మానవ శరీరంలోని ఏరియోలార్ కనెక్టివ్ టిష్యూ(విరళ సంధాయక కణజాలం)కి **సంబంధించనిది** ఏది?

A. కణజాలాల మరమ్మత్తులో సహాయపడటం

B. అవయవాల లోపల ఖాళీని నింపడం(ఫిల్లింగ్ ది స్పేస్)

C. అంతర్గత అవయవాలకు మద్దతు ఇవ్వడం

D. ఇన్సులేషన్ కోసం గ్లోబ్యూల్(కొవ్వు కణాలు)లను నిల్వ చెయ్యడం ✓

**Q18** General Science

ప్రధాన నాభి (కుంభాకార కటకం కోసం) గుండా వెళ్ళే లేదా కటకాన్ని తాకే ముందు ప్రధాన నాభి (పుటాకార కటకం కోసం) వద్ద కలిసినట్లు అనిపించే కాంతి కిరణానికి ఏమి జరుగుతుంది?

A. ఇది వక్రీభవనం తర్వాత ప్రధాన అక్షానికి సమాంతరంగా ఉద్భవిస్తుంది ✓

B. ఇది వక్రీభవనం తర్వాత యాదృచ్ఛికంగా వంగి ఉంటుంది

C. ఇది కటకం యొక్క నాభితలంలో ఒక ప్రతిబింబాన్ని ఏర్పరుస్తుంది.

D. ఇది ఎల్లప్పుడూ దృక్ కేంద్రం వద్ద అభిసరిస్తుంది

**Q19** General Science

సిరలలో కవాటాలు ఉండి, ధమనులలో ఎందుకు ఉండవో ఈ క్రింది వాటిలో ఏది సరిగ్గా వివరిస్తుంది?

A. ధమనులు శరీరం లోపల లోతుగా ఉంటాయి మరియు కండరాల ద్వారా మద్దతును పొందుతాయి.

B. ధమనులు ఆక్సిజనేటెడ్ రక్తాన్ని తీసుకువెళతాయి మరియు కవాటాలు అవసరం లేదు

C. సిరలు అధిక పీడనంతో రక్తాన్ని తీసుకువెళతాయి, కాబట్టి కవాటాలు పగిలిపోకుండా నిరోధిస్తాయి.

D. సిరలు తక్కువ పీడనం వద్ద రక్తాన్ని తీసుకువెళతాయి మరియు తిరిగి వెనక్కు ప్రవహించకుండా నిరోధించడానికి కవాటాలు అవసరం ✓

**Q20** General Science

వోల్టేజ్ జనకం(సోర్స్)ని మార్చకుండానే నిరోధకత(రెసిస్టెన్స్)ని మార్చడానికి విద్యుత్ వలయాలలో తరచుగా ఉపయోగించే పరికరం ___________.

A. అమ్మీటర్

B. రియోస్టాట్ ✓

C. వోల్ట్‌మీటర్

D. ఫ్యూజ్

**Q21** General Science

ఒక పుటాకార దర్పణం ముందు ఉంచిన వస్తువుకు మరియు దర్పణ ధ్రువానికి మధ్య దూరం 120 cm. ఆ దర్పణం ద్వారా ఏర్పడిన నిజ మరియు విలోమ ప్రతిబింబం, ధ్రువం నుండి 40 cm దూరంలో ఉన్న తెరపై ఏర్పడింది. ఆ దర్పణం యొక్క నాభ్యంతరం ఎంత?

A. + 60 cm.

B. - 60 cm.

C. - 30 cm. ✓

D. + 30 cm.

**Q22** General Science

సంకలన చర్యలు(ఎడిషన్ రియాక్షన్స్) ఏ రకమైన హైడ్రోకార్బన్ల లక్షణం?

A. ఆల్కైన్లు మరియు ఆల్కీన్లు రెండూ ✓

B. ఆల్కీన్లు మాత్రమే

C. ఆల్కేన్లు మాత్రమే

D. ఆల్కైన్లు మాత్రమే

**Q23** General Science

ఈ క్రింది వాటిలో విద్యుత్ శక్తి (P) కి **సరికాని** సంబంధం ఏది ?

A. P=V2/R

B. P=VI

C. P=R/V2 ✓

D. P=I2R

**Q24** General Science

సారూప్యతను పూర్తి చేయండి

ఖరీఫ్ : వర్షాకాలం :: రబీ : ___________

A. శరదృతువు

B. వేసవి కాలం

C. వసంత ఋతువు

D. శీతాకాలం ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q25** General Science

ఒక మూలకం 'X' యొక్క రెండు ఐసోటోపులు X-35 మరియు X-37 అయితే, క్లోరిన్ యొక్క సగటు పరమాణు ద్రవ్యరాశి (X-35 = 25% మరియు X-37 = 75% అయితే) ఇలా ఉంటుంది:

A. 36.0 u

B. 35.5u

C. 36.5 u ✓

D. 34.5 u

**Q26** General Science

ఒక వస్తువును కుంభాకార దర్పణం నుండి 30 cm దూరంలో ఉంచినప్పుడు అది మూడింట ఒక వంతు ఆవర్ధనాన్ని ఉత్పత్తి చేసినచో, ప్రతిబింబ దూరం ఎంత?

A. - 10 cm

B. + 90 cm

C. + 10 cm ✓

D. - 90 cm

**Q27** General Science

'X' cm నాభ్యంతరం గల ఒక కుంభాకార దర్పణం ముందు 40 cm దూరంలో ఒక వస్తువును ఉంచినప్పుడు, అది 8 cm దూరంలో ప్రతిబింబాన్ని ఏర్పరుస్తుంది. X విలువ ఎంత?

A. - 20/3 cm

B. + 10 cm ✓

C. + 20/3 cm

D. - 10 cm

**Q28** General Science

ఒక వస్తువు యొక్క స్థానాన్ని ఎల్లప్పుడూ _________ అని పిలువబడే ఒక సూచన బిందువు(పాయింట్ ఆఫ్ రిఫరెన్స్)ను పేర్కొనడం ద్వారా వివరిస్తారు.

A. తుది స్థానం

B. స్థానభ్రంశం

C. మూలం(ఆరిజిన్) ✓

D. అక్షం(యాక్సిస్)

**Q29** General Science

రాగి, జింక్ మరియు వెండి వంటి లోహాల రిఫైనింగ్(శోధనం) కోసం క్రింది వాటిలో ఏ పద్ధతిని ఉపయోగిస్తారు?

A. స్వేదనం(డిస్టిలేషన్)

B. సంగ్రహణం(ఎక్స్ట్రాక్షన్)

C. విద్యుద్విశ్లేష్య శోధనం(ఎలక్ట్రోలిటిక్ రిఫైనింగ్) ✓

D. ప్రగలనం

**Q30** General Science

ఒక మూలకం −2 ఆవేశంతో ఒక అయాన్‌ను ఏర్పరచినచో, ఇది దాని వేలేన్సీ(సంయోజకత) గురించి ఏం సూచిస్తుంది?

A. మూలకం 2 ఎలక్ట్రాన్‌లను కోల్పోయింది.

B. మూలకం 2 ఎలక్ట్రాన్‌లను పొందింది. ✓

C. మూలకం 2 ప్రోటాన్‌లను పొందింది.

D. మూలకం కేంద్రకంలో 2 ఎలక్ట్రాన్‌లను కలిగి ఉంది.

**Q31** General Science

రాగి లోహం సజల హైడ్రోక్లోరిక్ ఆమ్లానికి బహిర్గతమైనప్పుడు ఏర్పడు క్రియాజన్యాన్ని గుర్తించండి

A. చర్య ఏదీ జరగదు ✓

B. లవణం మరియు హైడ్రోజన్ వాయువు

C. లవణం మరియు క్లోరిన్ వాయువు

D. లవణం మాత్రమే

**Q32** General Science

_____________ అనేది స్థిరమైన, విచ్ఛిన్నకర రహిత రసాయనాలు ఆహార గొలుసులోని ప్రతి ఉన్నత పోషక స్థాయిలో క్రమంగా అధిక సాంద్రతతో పేరుకుపోయే ఒక ప్రక్రియ.

A. పర్యావరణ అనుక్రమం(సక్సెషన్)

B. జైవిక వృద్ధీకరణం(బయోలాజికల్ మాగ్నిఫికేషన్) ✓

C. జైవికసవరణీకరణ(బయోరెమెడేషన్)

D. జీవఅధోకరణం(బయోడీగ్రేడేషన్)

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q33** General Science

చర్య-ప్రతిచర్య బలాలకు సంబంధించి క్రింది వాటిలో ఏది/ఏవి **అసత్యం**?

(i) చర్య-ప్రతిచర్య బలాలు పరిమాణంలో అసమానంగా ఉంటాయి మరియు అవి ఎల్లప్పుడూ ఒకే దిశలో పనిచేస్తాయి.
(ii) చర్య-ప్రతిచర్య బలాలు వేర్వేరు వస్తువులపై పనిచేస్తాయి.
(iii) చర్య-ప్రతిచర్య బలాలు ఒకే వస్తువుపై పనిచేస్తాయి.

A. (i) మరియు (ii) రెండూ
B. (i) మరియు (iii) రెండూ ✓
C. (ii) మాత్రమే
D. (iii) మాత్రమే

**Q34** General Science

క్రింది జతలలో ఏది స్ట్రక్చరల్(నిర్మాణాత్మక) ఐసోమర్లుగా సరిగ్గా జతపరచబడినది?
A) పెంటేన్ - 2-మిథైల్‌బ్యూటేన్
B) బ్యూటేన్ - 2 - మిథైల్‌ప్రొపేన్
C) బెంజీన్ - సైక్లోహెక్సేన్

A. A, B మరియు C
B. A మరియు B మాత్రమే ✓
C. B మరియు C మాత్రమే
D. A మరియు C మాత్రమే

**Q35** General Science

పుష్పించే మొక్కలలో పుప్పొడి రేణువులోని పురుష బీజకణం స్త్రీ సంయోగబీజంతో సంయోగం చెందినప్పుడు ఏమి ఏర్పడుతుంది?

A. అండాశయం
B. పుప్పొడి రేణువు
C. జైగోట్(సంయుక్త బీజం) ✓
D. స్టిగ్మా(కీలాగ్రం)

**Q36** General Science

మెరిస్టెమాటిక్(విభాజ్య) కణజాలం మొక్కల పెరుగుదలకు దోహదం చేస్తుంది ఎందుకంటే దాని కణాలు:

A. పెద్ద సెంట్రల్ వాక్యుయోల్స్(కేంద్రక రిక్తికలు) కలిగి ఉంటాయి
B. మందపాటి ద్వితీయ కవచాలు కలిగి ఉంటాయి
C. శాశ్వతంగా బేధించబడతాయి(డిఫరెన్షియేట్ చేయబడతాయి)
D. జీవితకాలం నిరంతరాయంగా విభజించుకుంటాయి ✓

**Q37** General Science

సారూప్యతను పూర్తి చేయడానికి ఒక పదాన్ని ఎంచుకోండి

ఎపికల్ మెరిస్టెం(అగ్ర విభాజ్యం) : పొడవు :: లేటరల్ మెరిస్టెం : ________

A. నోడ్స్(కణుపులు)
B. కణ భేదం(సెల్ డిఫరెన్షియేషన్) మాత్రమే
C. కాండం యొక్క కొనలు
D. చుట్టుకొలత(గిర్త్) ✓

**Q38** General Science

బోర్ నమూనా ప్రకారం, పరమాణువులో ఎలక్ట్రాన్లు ఎక్కడ కనుగొనబడతాయి?

A. పరమాణువు వెలుపల ఖాళీ స్థలంలో విశ్రాంతి తీసుకుంటూ
B. కేంద్రకం లోపల స్థిర స్థానాల వద్ద
C. కేంద్రకం చుట్టూ స్థిర వృత్తాకార కక్ష్యలలో కదులుతూ ✓
D. పరమాణువు లోపల యాదృచ్ఛికంగా చెల్లాచెదురుగా

**Q39** General Science

ఒక పుటాకార దర్పణం యొక్క వక్రతా కేంద్రం (C) ______ వద్ద ఉంటుంది.

A. ధృవం (P) వద్ద
B. అనంతం వద్ద
C. దర్పణం వెనుక
D. దర్పణానికి ముందు ✓

**Q40** General Science

ఒక ద్రావణం యొక్క pH విలువ 3 అయినచో, ద్రావణంలో హైడ్రోజన్ అయాన్ల గాఢత ఎంత?

A. 1×10−3 M ✓
B. 3×10−2M
C. 3×10−3 M
D. 1×10−2 M

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play